ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
24.6.2025 మంగళవారం Monday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 25 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం



- రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు 500 బోనస్ ప్రజా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు.

03



## వ్యవసాయాన్ని
# పండగ చేస్తున్నాం
### రైతును రాజు చేయడమే మా లక్ష్యం



### పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం
- పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్

02

- రైతులే మా ప్రభుత్వ ప్రాధాన్యం
- రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో 9 వేలకోట్లు జమ
- కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమ
- బనకచర్లపై కెసిఆర్.. అసెంబ్లీలో చర్చకు రావాలి
- రైతునేస్తం సభలో సీఎం రేవంత్ రెడ్డి

రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు.

**హైదరాబాద్, జూన్ 24:** రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో



## క్యాట్‌లో ఆమ్రపాలికి ఊరట
తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు

02



## టీనేజ్ లవ్‌లో కూతురు
- మందలించినందుకు తల్లినే కాటికి పంపిన బాలిక
- ప్రియుడితో కలసి తల్లిని లేపేసిన టెన్త్ విద్యార్థిని
- మృతురాలు వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలుగా గుర్తింపు

02

# కేసీఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

- తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంగ్మూలం
- నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్
- బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపణ



దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు.

వివరాలు 3వ పేజీలో



## కౌశిక్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన విచారణ

02

## ప్రతిష్ఠాత్మకంగా బోనాలు



- రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు
- అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష
- పటిష్ఠాంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం సూచన

04



03

## కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు


నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# టీనేజ్ లవ్‌లో కూతురు

## మందలించినందుకు తల్లినే కాటికి పంపిన బాలిక

## ప్రియుడితో కలసి తల్లిని లేపేసిన టెన్త్ విద్యార్థిని



**హైదరాబాద్, జూన్ 24:** హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. సొంత కూతురే తల్లిని హత్య చేయించింది. అర్ధరాత్రి ఈ హత్య జరిగింది. హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో జరిగిన తల్లి హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓ పదో తరగతి చదువుతున్న బాలిక, ఆమె ప్రేమికుడు శివ, అతని తమ్ముడు కలిసి దారుణంగా తల్లి అంజలిని హత్య చేసిన ఘటన ఒక్కసారికి నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రేమకు అడ్డు చెప్పిందనే కారణంతో కన్నతల్లిని పదో తరగతి చదివే కుమార్తె ప్రియుడితో కలిసి హతమార్చింది. మృతురాలు అంజలి.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలు కావడం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతడితో ప్రేమాయణం సాగించిన బాలిక ఇంటి నుంచి వెళ్లి పోయింది. తన కుమార్తె కనిపించడం లేదని తల్లి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో గత రాత్రి ప్రియుడితో కలిసి బాలిక ఇంటికి వచ్చింది. నిద్రిస్తున్న తల్లి అంజమ్మ గొంతు నులిమి, కర్రతో తలపై కొట్టి చంపినట్టు సమాచారం. ప్రియుడు, అతడి తమ్ముడితో కలిసి బాలిక ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలికను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఈ దారుణ ఘటనపై నిందితురాలు తేజ శ్రీ చెల్లి ప్రియచెప్పిన వివరాల మేరకు ..ట్యూషన్ నుంచి వస్తున్న నన్ను మా అక్క గల్లీ లోనే ఆపిందని, అమ్మ ఒక ఐటమ్‌ను తీసుకుని రమ్మంది. పదా వెళ్దాం అని తీసుకెళ్లిందని తెలిపింది. 20 నిమిషాల తర్వాత అక్కా నేను ఇంటికి చేరుకున్నామని, అప్పటికే కిచెన్ లో అమ్మ స్పృహ లేకుండా పడి ఉందని పేర్కొంది. అమ్మను నేను చూసుకుంటా.. నువ్వు బయటకు వెళ్ళి మీ ఫ్రెండ్ ఎవరినైనా తీసుకుని రా.. గల్లీలో ఆంటీ వాళ్లకు ఎవరికీ చెప్పకు అని చెప్పిందని వెల్లడించింది. అంతేకాకుండా.. మా అమ్మ ఇంకా చనిపోలేదు అని తెలుసుకున్న అక్క.. మళ్ళీ శివకి కాల్ చేసిందని, అమ్మ ఇంకా చనిపోలేదు. కాళ్లు చేతులు ఆడిస్తోంది అని చెప్పింది. మళ్ళీ శివ, యశ్వంత్ వచ్చారు. సుత్తితో అమ్మ తలపై కొట్టారు.. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత వెళ్ళిపోయారు.. నేను అప్పుడే వచ్చాను. చూసే సరికి అమ్మ రక్తపుమడుగులో పడి ఉంది.. వెళ్ళి చేతులు రుద్దాను.. లేపే ప్రయత్నం చేశాను. కానీ అక్క మాత్రం దగ్గరికి కూడా రాలేదు. అమ్మ చనిపోయింది లేపి వేస్ట్ అన్నదని ప్రియ వెల్లడించింది.

# ఓయూ పరిధి పరీక్షల ఫలితాలు

**హైదరాబాద్,జూన్24 :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీసీఏ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామన్నారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# కౌశిక్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన విచారణ

**హైదరాబాద్, జూన్ 24:** క్వారీ యజమానిని బెదిరించిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగించింది. వరంగల్ కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చినట్లు పిటిషనర్ తరపు న్యాయవాది రమణారావు కోర్టుకు వివరించారు. సుబేదారీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈ నెల 16న కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 17న విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఆ లోపే 21న కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. వరంగల్ జిల్లా కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది. బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగించింది.

# ఎరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

**న్యూఢిల్లీ, జూన్ 24:** రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# క్యాట్‌లో ఆమ్రపాలికి ఊరట

## తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు

**న్యూఢిల్లీ, జూన్ 24:** క్యాట్‌లో ఐఎఎస్ అధికారి కాట్ర ఆమ్రపాలికి ఊరట దక్కింది. ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చింది. తెలంగాణ నుంచి రిలీవై ఏపీ క్యాడర్‌లో చేరిన ఐఏఎస్ అధికారిణ కాటా ఆమ్రపాలికి కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ క్యాట్‌ఊరట లభించింది. ఆమెను తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో తెలంగాణలో పని చేసిన ఆమె.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం (డీఓపీటీ) ఉత్తర్వులతో నాలుగు నెలల క్రితం ఏపీకి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ తనను తెలంగాణకు కేటాయించాలని ఆమె క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను అనుమతించిన క్యాట్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆమె తిరిగి తెలంగాణకు వచ్చే అవకాశం ఉంది.

# రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి



రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం. శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷-దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ' అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.

# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం

- కాంగ్రెస్ పాలన గోల్డెన్ పీరియడ్
- అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంది
- కులగణనతో మోడీకి సవాల్
- నామినేటెడ్ పోస్టులు పొందిన వారు బాగా పనిచేయాలి
- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యతగా వ్యవహరించాలి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థిని అధిష్టానం సూచిస్తుంది
- పార్టీ క్రమశిక్షణ తప్పిన వారిపై వేటుకు వెనకాడం
- పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్




**హైదరాబాద్, జూన్ 24:** పదేళ్లపాటు తెలంగాలో కాంగ్రెస్‌దే అధికారమని, మరోమారు అధికారంలోకి తీసుకుని వచ్చేలా పార్టీనేతలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు బాధ్యతలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 18 నెలల కాంగ్రెస్ పాలన నిజంగానే గోల్డెన్ పీరియడ్ అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటి అనేక అంశాలు రాబోతున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. త్వరలో మార్కెట్, టెంపుల్ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని చెప్పారు.'మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా పని చేయాలి. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందే. పని చేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన వారికి పదవులు ఇచ్చాం. లక్ష్యాలు నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో కులగణన చేసి మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరాం. కేంద్రం కూడా జనగణనతోపాటు కులగణన చేసే పరిస్థితికి తీసుకువచ్చాం. ఎస్సీ వర్గీకరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువస్తున్నాం. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రియాశీలంగా ఉండాలి. పార్టీ పదవిని కార్యకర్తలు చిన్నచూపు చూడవద్దు. పదవుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కార్యకర్తలకే తీరని నష్టం అని సీఎం అన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ ఉప ఎన్నికలో గెలవాల్సిందే అని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందరినీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. ఇక.. అభ్యర్థి ఎంపికకు సంబంధించి గత కొన్ని రోజులుగా చర్చ నడుస్తోంది. తామే అభ్యర్థులమంటూ కొంతమంది తేల్చిచెబుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని చెప్పారు. అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు. ఏ ఎన్నిక జరిగినా ఒకే పక్రియ ప్రకారం అభ్యర్థి ఎంపిక ఉంటుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కూడా అదే పక్రియ ఉంటుందని స్పష్టం చేశారు. పదవులు వచ్చిన వాళ్ళు రాష్ట్రమంతా తిరిగి పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఇక.. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతోందని వారు చెప్పుకొచ్చారు. మరోవైపు నిన్న గాంధీ భవన్‌లో గొర్రెలతో నిరసన చేయడంపై సీఎం చాలా సీరియస్ అయ్యారు. గాంధీ భవన్‌లో ఇలాంటివి ఎంటర్ టైన్ చేయొద్దని ఆదేశించారు. నిరసనకు ఓ పరిమితి ఉంటుందన్నారు. కాంగ్రెస్ అందరి అభిప్రాయం తీసుకుంటుందని.. అందరినీ గౌరవిస్తుందన్నారు. ఇది పార్టీ ఆఫీసా ఇంకా ఏమైనానా అని గాంధీభవన్ ఆఫీస్ బేరర్స్‌ను ప్రశ్నించారు. ఇష్టా రీతిలో నిరసనలు చేస్తుంటే ఏం చేస్తున్నారు అని సీఎం ప్రశ్నించారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని సీఎం హెచ్చరించారు. అలాగే ఇంచార్జ్ మంత్రుల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే భాధ్యత ఇంచార్జ్ మంత్రులకు అప్పగించినా చేయడం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం గెలిచేలా ఇంచార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల దగ్గర ఫండ్స్ పెట్టామని, వాటిని సరిగ్గా ఉపయో గించడం లేదని పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణ

## రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఈసీ లేఖ



**న్యూఢిల్లీ, జూన్ 24:** గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల పక్రియ సమగ్రతపై అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది.ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ పక్రియను రికార్డు చేయిస్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెర్గి÷డ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

# కేసీఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

## ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంగ్మూలం
## నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు
## బీఆర్ఎస్, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్
## బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపణ

**హైదరాబాద్, జూన్ 24:** దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపో యిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశా రని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐ పీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్య నేతల ఫోన్లు ట్యాప్ చేశారు. పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్



గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడక పోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు. ఈ కేసులో అసలైన దోషులు తెలియాలంటే సీబీఐతో విచారణ చేయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

## 9రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ
## సన్నధాన్యం క్వింటాకు 500 చొప్పన బోనస్
## రూ.22వేల కోట్ల వ్యయంతో ఇళ్ల నిర్మాణం
## డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, జూన్ 24:** కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ రూపంలో ఈరోజు వరకు 1,199 కోట్ల రూపాయలు రైతులకు ప్రజా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. రైతన్నకు ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు రైతు బీమా పథకాన్ని అమలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం కింద 42.16 లక్షల మంది రైతులకు భీమా అందించామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడాతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తున్నాం. దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నాం. 93.7లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలకు రూ. 95,351 కోట్లు ఖర్చు చేస్తున్నాం అని చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని.. మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయనున్నామని స్పష్టం చేశారు. 'నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి పాఠశాల 25 ఎకరాల్లో.. 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం. మొదటి సంవత్సరం 58 పాఠశాలలు నిర్మించేందుకు 11,600 కోట్లు కేటాయించాంరాష్ట్రంలోని 3.10 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. సన్న బియ్యం కోసం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుంది. రాష్ట్రంలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఇందుకుగాను తాజా బ్జడెట్లో 23,373 కోట్లు కేటాయించాం.' అని భట్టి వ్యాఖ్యానించారు.






# పాస్‌పోర్టు సేవల్లో అరుదైన గుర్తింపు

## రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్‌కు అవార్డు
## ఉత్తమ సేవలకు గాను పోలీసులకు ప్రశంసలు

**న్యూఢిల్లీ,జూన్ 24:** రాజధాని దిల్లీలో జరుగుతున్న ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారుల సమావేశం-2025లో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి అరుదైన గుర్తింపు దక్కింది. 2024-25 మధ్య కాలానికి గానూ ' సంస్కరణలు, ప్రజా సేవపట్ల నిబద్ధత' విభాగంలో హైదరాబాద్ ఆర్పీవో (రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్) అవార్డు సాధించింది. ఈ అవార్డును మంగళవారం నిర్వహించిన 13వ పాస్‌పోర్టు సేవా దివస్ కార్యక్రమంలో విదేశాంగశాఖ సహాయమంత్రి పవిత్ర ప్రదానం చేశారు. హైదరాబాద్ పాస్‌పోర్టు అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ ఈ అవార్డు అందుకున్నారు. అంతేకుండా పాస్‌ఫోర్టు వెరిఫికేషన్‌లో ఉత్తమ సేవలు అందించినందుకుగానూ తెలంగాణ పోలీసు విభాగాన్ని కూడా సత్కరించారు. తెలంగాణ పోలీస్ తరఫున ఇంటెలిజెన్స్ డీజీ బత్తుల శివధర్‌రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించినందుకు గుర్తింపుగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలంగాణ పోలీసులకు 'సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్'ను ప్రదానం చేసింది. జూలై 24, 2024న న్యూఢిల్లీలో జరిగిన పాస్‌పోర్ట్ సేవా దివస్ కార్యక్రమంలో ఈ ప్రశంసా పత్రాన్ని తెలంగాణ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి స్వీకరించారు. విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెంటా హాజరై గుర్తింపు పత్రాన్ని అందించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 8,06,684 పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణను తెలంగాణ పోలీసులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ధృవీకరణలు పూర్తిగా నిర్ణీత వ్యవధి 15 రోజులలోపు పూర్తయ్యాయి. వాస్తవానికి, తెలంగాణలో పాస్‌పోర్ట్ ధృవీకరణలకు తీసుకున్న సగటు సమయం 7 రోజులకు కూడా తగ్గిందనే ప్రశంసనీయమైన ఘనతను సాధించారు. ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి, ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి, తెలంగాణ పోలీసులు స్వయంగా అభివృద్ధి చేసిన 'సత్యాపన్', 'వెరిఫాస్ట్' సాఫ్ట్‌వేర్‌లు కీలక పాత్ర పోషించాయి. ఫేస్ రికగ్నిషన్, డేటా మ్యాచింగ్ టెక్నాలజీలతో కూడిన ఈ సిస్టమ్‌లు సీసీటీఎన్ఎస్, పాత పాస్‌పోర్ట్ దరఖాస్తు డేటా, ఇతర డేటాబేస్‌లతో సరిపోల్చడం ద్వారా దరఖాస్తుదారులకు ఏమైనా నేరచరిత్ర ఉంటే త్వరగా గుర్తించగలుగుతున్నాయి. 2014 నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు తెలంగాణ పోలీసుశాఖ ఈ విషయంలో ఉత్తమ ప్రదర్శన కలిగిన రాష్ట్రాల జాబితాలో స్థానం దక్కించుకోవడం గర్వకారణం. ఇది పబ్లిక్ సర్వీసు పట్ల పోలీసుశాఖ చూపిన నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ మేరకు, 2024-25లో తెలంగాణ పోలీసులకు లభించిన ఈ జాతీయ గుర్తింపుపై, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్ని యూనిట్ల అధికారులను, ప్రత్యేక బ్రాంచ్ అధికారులను, సంబంధిత సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. పౌరులకు వేగవంతమైన, పారదర్శకమైన, అవినీతి రహిత సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్రం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టి సారించింది.



# కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

## ఎపి సిఎం తీరు నమ్మదగినదిగా లేదు
## బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, జూన్ 24:** గోదావరి,కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. గోదావరి-కావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన సూచనలతో ఇప్పటి పరిస్థితులను పోల్చుతూ, అప్పట్లో కేసీఆర్ సముద్రంలో వృథాగా పోతున్న నీటిని రెండు రాష్ట్రాలు కలిసి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలని లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం పూర్తిగా వక్రదిశలోనిదని, ఆయన లక్ష్యం తెలంగాణ ప్రజల హక్కులను పక్కదారి పట్టించడమేనన్నారు. రైతుల సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేస్తున్న సంబరాలపై కూడా జగదీష్ రెడ్డి కఠినంగా స్పందించారు. 'రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినందుకా సంబరాలు? రైతు భరోసా మూడు విడతలు వాయిదా వేసినందుకా సంబరాలు?' అని ప్రశ్నించారు. రైతులు అంటే కేవలం కొన్ని రాజకీయ నేతల కుటుంబాలేనా అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు నమ్మి గెలిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆంధ్ర ప్రయోజనాలను కాపాడేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# డ్రగ్స్‌తో లక్షలు సంపాదించాలన్న ఆశ

## పోలీసులకు దొరకి ఉన్న ఉద్యోగం పోగొట్టుకున్న టెక్కీ

**హైదరాబాద్, జూన్ 24:** సాఫ్ట్వేర్ ఉద్యోగంతో వస్తున్న లక్షల జీతాలు సరిపోవంటూ డ్రగ్స్ అమ్మకాలకు దిగడంతో చేస్తున్న ఉద్యోగం ఊడింది. ఒకటికి రెండుసార్లు ఎక్సైజ్ సిబ్బందికి పట్టుబడి ఊచలు లెక్కించాల్సిన పరిస్థితి ఏర్పాడింది. ప్రకాశం జిల్లా దర్శి ప్రాంతానికి చెందిన వి. వెంకట జగదీశ్వర్ రెడ్డి (25) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి రాజేంద్రనగర్ మండలం మైలార్ దేవులపల్లి ప్రాంతం మైఫిల్ హోటల్ సమీపంలో డ్రగ్స్ ను తీసుకు వెళ్తుండగా డీటీఎఫ్ సీఐ ప్రవీణ్ కుమార్ మంగళవారం తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. నిందితుడి వద్ద 23.3 ఎండీఎంఏ డ్రగ్స్, సెల్ ఫోన్, బైకును స్వాధీనం చేసుకున్నారు. బీటెక్ చదివి బెంగళూరులో కాట్నీ వెల్ అనే సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ అక్కడే డ్రగ్స్ కి అలవాటు పడ్డాడు.బెంగళూరుకు చెందిన సైఫ్ షరీఫ్ అనే వ్యక్తి వద్ద రూ. 1500 ఒక గ్రాము చొప్పున ఎండీఎంఏ డ్రగ్స్ ను కొనుగోలు చేసి హైదరాబాదులో రూ. ఐదు వేల నుంచి రూ. 8 వేల వరకు గ్రామ చొప్పున అమ్మకాలు జరుపుతున్నాడు. ఈ మధ్యనే ఎండీఎంఏ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతూ ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి కండిషన్ బెయిల్ పై బయటకు వచ్చాడు. మళ్లీ డ్రగ్స్ తో మంగళవారం డీటీఎఫ్ శంషాబాద్ టీంకు పట్టుబడ్డాడు. డ్రగ్స్ అమ్మకాలతో మొదటగా ఉప్పల్లో పట్టుబడటంతో చేస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగం పోయింది. కేసు పూర్వపరాలను శంషాబాద్ ఏఎస్ అయినేని శ్రీనివాసరెడ్డి శంషాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో పోలీస్ వివరించారు.

# ఇంటికి చేరే లోపు మృత్యు ఒడికి

**హైదరాబాద్,జూన్24 :** హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో దారుణం చోటు చేసుకుంది. దైవ దర్శనం కోసం వెళ్లి తిరిగి వస్తుండగా.. ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. నగరంలోని దబీపురకు చెందిన అమిత్ కరణ్-కృతిక దంపతులు కుటుంబసభ్యులతో కలిసి మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీ మాత ఆలయానికి వెళ్లి ఆదివారం దర్శనం పూర్తి చేసుకున్నారు. మళ్లీ తిరిగి హైదరాబాద్‌కి వస్తుండగా.. సోమవారం కారు కూకట్‌పల్లిలో ఆగిపోయింది. వాహనం ఎంతకీ స్టార్ట్ కాకపోవడంతో కృతిక తన కుమారుడితో కలిసి కారు దిగింది. ఇంతలో వెనక నుంచి వచ్చిన బొలెరో వాహనం అతి వేగంగా వచ్చి ఆమెను బలంగా ఢీకొనడంతో ఆమె ఎగిరి కొంత దూరంలో పడింది. ఆమెను ఢీకొట్టిన వాహనం ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ ఘటనలో కృతికతో పాటు ఆమె కుమారుడికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిరువురిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందింది. బాలుడు చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన జరిగిన ప్రాంతంలోని సిసిటివి ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# ప్రతిష్టాత్మకంగా బోనాలు

**రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ**

**భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు**

**అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష**



పటిష్టాంగా ఏర్పాట్లు చేయాల మంత్రి పొన్నం సూచన

హైదరాబాద్, జూన్ : చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యతం వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరపున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసి పోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.



# హమ్మయ్య యుద్ధం ముగిసింది!

**సంపాదకీయం**

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు.

మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యుద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.



# ట్రంప్ ప్రకటనపై సానుకూలత

**యుద్ధాన్ని ఆపేస్తున్నట్లు ఇరాన్ అంగీకారం**

**టెహ్రాన్, జూన్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరుగుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఇంకా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. 'కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు' అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ ఎలా జరగనుందనే దాన్ని కూడా ఆయన అందులో వివరించారు.'ఇప్పటినుంచి దాదాపు ఆరు గంటల తర్వాత ఇరాన్–ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టాల్సిఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇజ్రాయెల్ కాల్పుల విరమణను మొదలుపెడుతుంది. అలా 12 గంటలు ముగిసిన తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారిక ముగింపు లభిస్తుంది. ఈ ఒప్పందం అమల్లో ఉన్న వేళ పరస్పరం శాంతియుతంగా, గౌరవ ప్రదంగా వ్యవహరించాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఇక్కడి నుంచి 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ కూడా దీన్ని పాటించాల్సి ఉంటుంది. అయితే, తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ (ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. అయితే, కాల్పుల విరమణను ప్రకటించడానికి చివరి నిమిషం వరకు టెహ్రాన్ దాడులకు పాల్పడింది. పలు దఫాలుగా ఇజ్రాయెల్ పైకి క్షిపణులు ప్రయోగించింది. దీని కారణంగా బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత ఇరాన్ చేసిన ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తామూ ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగ మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత కాసేపటికే.. టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరివరకు శక్తిమంతమైన పోరాటం కొనసాగించాయని చెబుతూ.. కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

# కాల్పుల విరమణను అంగీకరించిన ఇజ్రాయిల్



**టెల్ అవీవి:** పశ్చిమాసియాలో యుద్ధం చల్లారినట్లే కన్పిస్తోంది. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు దేశాలు అంగీకరించాయి. ఇప్పటికే టెహ్రాన్ కాల్పుల విరమణను మొదలుపెట్టగా.. సీజ్ ఫైర్‌ను తామూ అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ నుంచి అణుముప్పు తొలగిపోయిందని నెతన్యాహు అందులో పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు

**స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు**




**న్యూఢిల్లీ:** కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు మొదలయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్–ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడి చమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈ ప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుస్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హర్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీనివల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు కూడా దూసుకెళ్తున్నాయి. మధ్యాహ్నం సమయానికి సెన్సెక్స్ 945 పాయింట్ల లాభంతో 82,842.37 వద్ద కొనసాగుతుండగా.. నిఫ్టీ సైతం 302 పాయింట్ల లాభంతో 25,274.55 వద్ద ట్రేడయ్యింది.

# విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

**లెక్కల మాస్టార్‌పై ఫోక్సో కేసు నమోదు**

**విధుల నుంచి తొలగించిన ప్రభుత్వం**

**సిమ్లా, జూన్ 24 :** 24మంది విద్యార్థినులను వేధించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. ఆ ఉపాధ్యాయుడుని విధుల నుండి తొలగించడంతో పాటు మూడు రోజుల పాటు కస్టడీ విధించినట్లు వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్‌లో సిర్మౌర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో నిందితుడు గణితశాస్త్రం బోధిస్తున్నాడు. 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుని వేధింపుల గురించి పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు తమను అనుచితంగా తాకాడని 24 మంది విద్యార్థులు ప్రిన్సిపల్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులను ఒక సమావేశానికి పిలిపించారు. వారిలో చాలామందికి తమ పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి తెలియదని తేలింది. అనంతరం పాఠశాల అధికారులు ఈ ఫిర్యాదును పాఠశాల లైంగిక వేధింపుల నిరోధక కమిటీకి పంపారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా మూడు రోజుల కస్టడీ విధించినట్లు తెలిపారు. విద్యాశాఖ సైతం వెంటనే స్పందించిందని, నిందితుడుని తక్షణమే సస్పెండ్ చేసిందని అధికారులు తెలిపారు. 'తీవ్రమైన,సున్నితమైన సమస్య'గా పేర్కొంటూ పాఠశాల డైరెక్టర్.. ఈ ఘటనపై వెంటనే విచారణ జరపాలని డిప్యూటీ డైరెక్టర్‌ను ఆదేశించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
25 జూన్ 2025


# వైకుంఠ రథం మంజూరు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి

## బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేశ్



**నేటిసాక్షి ప్రతినిధి రుద్రంగి:** రుద్రంగి మండలానికి వైకుంఠ రథం మంజూరు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులు,గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ రుద్రంగి లోని స్మశాన వాటిక దూర ప్రాంతంలో ఉందని ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేయడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి వైకుంఠ రథాన్ని అందజేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత కూరగాయల మార్కెట్ కేంద్రమంత్రి బండి సంజయ్ నిధులతో కట్టడం జరిగిందని,కేంద్ర ప్రభుత్వ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులకు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన అదే సిసి రోడ్డు పనులకు మళ్ళీ స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమిపూఎమ్మెల్యే చేయడం విడ్డురంగా ఉందని అన్నారు. పేదలకు ఇచ్చే సన్నబియ్యం మోదీ మూడు నెలలకు కలిపి ఒకేసారి ఇచ్చారని, రుద్రంగి లో నిర్మించే సిసిరోడ్లు, డ్రైనేజ్ లు, ఇందిరమ్మ 9ఇండ్లు, కేంద్ర ప్రభుత్వ నిధులేనని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదని ఆరోపించారు. నిరుపేదలకు ఇవ్వాల్సిన పథకాన్ని ఆర్థికంగా ఉన్నవారికి ఇస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే తన ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి చేయడం లేదని కేంద్ర ప్రభుత్వ నిధులతో చేస్తున్నాడని ప్రజలు గ్రహించాలని మోసపూరిత కాంగ్రెస్ మాటలతో ఆరు గ్యారంటీలను మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కర్ణవత్తుల వేణుగోపాల్, బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్, బోయిని రాజు,గడ్డం రవీందర్, పెద్ది శ్రావణ్,గడ్డం గణేష్ , గండి శ్రీను,పడాల గజనందు, పడాల నరేష్,బొబ్బిలి గణేష్,అక్కెనపెల్లి నర్సింగరావు, బోండ్ల వినయ్, మేకల సురేష్, లింగంపల్లి నవీన్, లింగంపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి

- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.
- మక్తల్ పోలీస్ స్టేషన్ ను అస్మికంగా తనిఖీ చేసిన: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి,నారాయణపేట , జూన్ 24 :** మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్లి మక్తల్ పోలీస్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, ఎక్కువ ఏలాంటి కేసులు వస్తున్నాయని, రిసెప్షన్ స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని, కేసు నమోదు అయినా వెంటనే రిసిప్ట్, ఎఫ్ ఐ ఆర్ కాపీ తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ప్రజలు తీసుకువచ్చే ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు. బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా, నాదొక ద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. 167 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని మరియు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరూ కృషి చేయాలని, సిబ్బంది ఏ డ్యూటీ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సిబంది అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఫంక్షనల్ వర్టికల్స్, జనరల్ డైరీ రికార్డులు. రిసెప్షన్, పిటిషన్ విచారణలకు సంబంధించి పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, PDS రైస్, మత్తు పదార్థాల అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ రామ్ లాల్,ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, ఆచారి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులందరికీ జీరో సర్వీసుతో బదిలీలు

## ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్

**నేటిసాక్షి, రాయికల్ :** ప్యానల్ గ్రేడ్ ప్రధానోపాధ్యాయులకు జీరో సర్వీసు తో కూడిన బదిలీలు, తదనంతరం పదోన్నతులు చేపట్టాలనే ఉద్దేశంతో విద్యాశాఖ ప్రతిపాదనలు తయారు చేసి ముఖ్యమంత్రి అనుమతి కోసం సి.ఎం.వో కార్యాలయం కు పంపినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు కూడా జీరో సర్వీసు తో కూడిన బదిలీలు చేపట్టాలని ఆర్యుపిపిటి రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు వేలుపల స్వామియాదవ్ సిఎం ను కోరారు. ఈ మేరకు స్కూల్ అసిస్టెంట్స్ పదోన్నతులు, మిగులు భాషా పండితులకు, ఎస్.జి.టి లకు ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ పక్షాన కోరుతూ వినతి పత్రం పంపినట్లు రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. కేవలం పి.జి హెచ్.ఎం లకు మాత్రమే జీరో సర్వీసు తో బదిలీలు, పదోన్నతులు చేపట్టడం ద్వారా క్రింది స్థాయిలో ఖాళీలు ఏర్పడడంతో విద్యాప్రమాణాలు కుంటు బడే ప్రమాదం ఉందని. అలాగే విద్యాబోధన లో, ఫలితాలలో తీవ్ర ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కుంటు బడే విద్య ప్రమాణాలను, ఆటంకాలను అధిగమించడంలో భాగంగా పి.జి.హెచ్.ఎం లతో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులందరికి కూడా జీరో సర్వీసు తో కూడిన బదిలీలు పదోన్నతులు చేపట్టి అందరికి సమ న్యాయం చేయాలని కోరినట్లు చెప్పారు, ఇట్టి వినతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖకు కూడా పంపినట్లు ఆర్. యు.పి.పి రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ, రైతుల ఆధ్వర్యంలో రైతు భరోసా పై సంబరాలు

## పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 24 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని స్థానిక ఇందిరా గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మరియు రైతుల ఆధ్వర్యంలో రైతు భరోసాపై అంబరాన్నంటిన సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ,ప్రజా ప్రభుత్వం ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో, ఆ హామీలన్నీ తుచ తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, అదేవిధంగా రైతు భరోసా నిధులు రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల దీవెనలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, 9 రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో నగదు జమ చేసినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతన్నలు మాట్లాడుతూ వర్షాకాల పంటలకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా పథకం కింద మన తెలంగాణ ప్రజా ప్రభుత్వం 9వేయిల కోట్ల రూపాయల నగదు జమ చేసినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తు,రానున్న రోజులలో ప్రజా ప్రభుత్వానికి , కాంగ్రెస్ పార్టీ కి ఎల్లప్పుడూ మద్దతుగా వుంటామని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ,మండల నాయకులు, కార్య గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల అధ్యక్షులు వీరన్న, మాజీ ఎంపిటిసి సీమ గోపాల్, నాయకులు మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు గోవర్ధన్ జనార్ధన్,పి. నారాయణ, రాఘవేంద్ర, కృష్ణారెడ్డి, ఎన్ ఎస్ సి వై నాయకులు అన్వర్ సాదాత్, చెన్నయ్య, పెంట మీద సత్తన్న,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు

## ఎస్సై బిజ్జ శ్రీనివాసులు






**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేటీ దొడ్డి:- మండల పరిధిలోని నందిన్నె ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక ఎస్సై బిజ్జ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మదకద్రవ్యాల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ ఎస్సై శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై బిజ్జ శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. మద్యం మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు బారిన పడతారని కాబట్టి యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ గారిని కలిసిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాఎస్సి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సోమవారం రోజుజోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ నీకలచి వినతి పత్రం ఇవ్వడం జరిగింది బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో S C C గ్రూప్ చెందినటువంటి సీట్లను గ్రూపు వారికేటాయించాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది కలెక్టర్ గారు స్పందించి దీనిపై విచారించి ఎవరికి ఏ న్యాయం జరగాలో ప్రభుత్వంతో ఆలోచించి కచ్చితంగా ఈ గ్రూపు వారికి న్యాయం జరిగేలా చూసుకుంటానని చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా S C 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు హోలియ దాసరి రామ్ చందర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బేడ బుడగ జంగం భీమయ్య ఉద్యోగ సంఘం నాయకులు ఆకుల మన్నెంకొండ చన్నంశెట్టి కృష్ణయ్య హోలియ దాసరి సంగం జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి జిల్లా కోశాధికారి ఉప్పు వీరేష్ టౌన్ అధ్యక్షులు కే ప్రవీణ్ సిహెచ్ వెంకటేష్ బేడ బుడగ జంగం యూత్ లీడరు బాల రంగడు కురుమన్న ఈశ్వరయ్య మద్ది జమ్మన్న బిసన్న మాల దాసరి సంఘం అధ్యక్షులు ఆంజనేయులు గుండన్న శ్రీను అంజి తదితర సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# రైతు భరోస పై రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 24 :** రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డితో గారి ముఖాముఖి సమావేశం రాష్ట్రవ్యాప్తంగా రైతుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూ, వ్యవసాయ రంగంలో నూతన మార్గదర్శకత కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు రైతుల అనుభవాలు, సూచనలు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. రైతుభరోస గురించి తమ అనుభవాలను, అభిప్రాయాలను గౌరవనీయ ముఖ్యమంత్రి గారితో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామకోటి, ఏ.పారశురాం, మరికల్ గ్రామ రైతులు ,మండల నాయకులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



# రాయికల్ పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు

- ప్రణాళిక ప్రకారం నిధుల వినియోగం
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్



**నేటిసాక్షి, రాయికల్ :** తెలంగాణా సర్కార్ రాయికల్ పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ఇట్టి నిధులను ప్రణాళిక ప్రకారం వినియోగిస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ-ప్కుమార్ తెలిపారు. రాయికల్ పట్టణంలో మంగళవారం ఆయన పర్యటించారు. పలు వార్డుల్లో కాలి నడకన కలియతిరిగి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం గుడేటి రెడ్డి సంఘ భవనంలో మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.19 లక్షల 60 వేలు సాయం చెక్కులను, 71 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన రూ.71 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాయికల్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తనన్నారు. రాయికల్ పట్టణానికి రూ.15కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, రాయికల్ పట్టణ ప్రజల పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పాత బకాయిలు రూ. 3కోట్లు మంజూరు చేయించానని, నూతనంగా మరో రూ.3కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ.15కోట్ల నిధులకు పట్టణంలో పనులకు అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచనలు చేసారు. రాయికల్ మండల పరిధిలోని ఒక్కో గ్రామానికి దాదాపు రూ.20 లక్షలకు పైగా నిధులు మంజూరు చేసామని వాటితో పలు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, ఎంపిడిఓ చిరంజీవి, ఎఇ ప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు గన్నె రాజిరెడ్డి, రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి, కోల శ్రీనివాస్, అనుపురం శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ ఏడాదిలో సంక్షేమం, అభివృద్ధి పై సమీక్ష, కూటమి ప్రభుత్వం భవిష్యత్ కార్యాచరణను పై అమరావతిలో ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి నియోజకవర్గంలో నుంచి ముఖ్యమైన ప్రజా ప్రతినిధితో పాటు అధికార యంత్రాంగం పాల్గొంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏడాది పాలనలో తీసుకొచ్చిన అభివృద్ధి, సూపర్ సిక్స్ పథకాల అమలు, స్వర్ణాంధ్ర విజన్ 2047ను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు, చెప్పిన విషయాలను పూర్తిగా అవగతం చేసుకున్నామన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం-రైతు పక్షపాతి

## హర్షం వ్యక్తం చేసిన మక్తల్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 24:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులను గత సోమ వారం నుంచి అకౌంట్లలో జమ చేస్తోంది. ఇవాళ ఏకంగా 15 ఎకరాల వరకూ ఉన్న రైతులకు డబ్బు జమ చేసింది. అందువల్ల 15 ఎకరాలు ఉన్న రైతులకు.. ఎకరానికి 6వేల చొప్పున 9 రోజుల్లో మొత్తం రూ.9 వేల కోట్లు ను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగింది, గత సోమవారం ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డిగారు ప్రారంభించినారు

**నాడు దేశవ్యాప్తంగా.. నేడు తెలంగాణలో రుణమాఫీ..**

దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగింది. తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చెల్లించింది.తొలకరికి ముందే రైతులకు పెట్టుబడి సాయం అందించిన తొలి ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలిచింది. ప్రజా ప్రభుత్వం గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిది, రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని మరోసారి చాటి చెప్పిన ఘనత రేవంతన్న సర్కార్ ఇంత గొప్ప కార్యక్రమానికి నాంది పలికి తెలంగాణ రైతాంగానికి రైతు భరోసా తో పాటు యావత్ కాంగ్రెస్ కుటుంబానికి నైతిక భరోసాను కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి,రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి పశుసంవర్ధక శాఖ మాత్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాలుస్తూ రైతులతో కలిసి రైతు సంబరాలు నిర్వహించడం జరిగింది.. మక్తల్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి పెద్ద ఎత్తున రైతు సంబరాలు నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదు

## మాదక ద్రవ్యాలకు ఎవరూ బానిసలు కాకూడదని ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు

**నేటి సాక్షి :జిన్నారం :** మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలో భాగంగా బొల్లారంలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే దుష్పలితాల గురించి ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, అవగహనా కల్పించారు. విద్యార్థి దశనుండే మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్పలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతియొక్కరి పై ఉందన్నారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం మరియు సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్, ఆదేశాల మేరకు బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు బానిసను కామని,మాదక ద్రవ్యాలకు బానిసలూ కాకుండా భాద్యతగల పౌరులుగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు.



### మొక్కలు నాటిన ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి

మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల భాగంగా శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చెసిన ప్రతిజ్ఞ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఆవరణలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి మొక్కలు నాటారు.పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి భాద్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ దశరథ, కిష్ట రెడ్డి,శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి,పోలీస్ సిబ్బంది , విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలి

## కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఈ సమావేశంలో విద్యార్థుల స్కూల్, కాలేజ్ కి సమయానికి వెళ్లేలా అధికారులు వారికీ బస్ సౌకర్యం కల్పించాలని, పక్క ప్రణాళికతో ఉండి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, కల్లూరు మోడల్ స్కూల్ కి అదనపు బస్సులు కేటాయించాలని,యోజకవర్గంలోని పలు గ్రామాల్లోకి బస్సులు కావాలని, మరిన్ని రిక్వెస్ట్ స్టాప్ లు కావాలని,పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో ఆర్.ఏం రాజు,డివిఏం భూపతి రెడ్డి, కోరుట్ల డీఎం మరియు ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయానికి విరాళం



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 24 :** నారాయణపేట జిల్లాలోని మండల కేంద్రంలోని పెద్ద చెరువు పై వెలిసిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయానికి మరికల్ గ్రామానికి చెందిన మంగలి నారాయణ ఆధ్వర్యంలో రూ, 5116 లు విరాళాన్ని మంగళవారం నాడు దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా మరికల్ యూవక మండలి మాజీ అధ్యక్షులు హరి ప్రసాద్ ఆధ్వర్యములో రూ,1116లు దేవాలయం కమిటీ సభ్యులకు విరాళమును అందజేశారు.

# రోడ్డు సౌకర్యం తీర్చిన పేట ఎమ్మెల్యే




**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 24:** సుద్దబండ తండా ప్రజల చిరకాల కోరిక తీర్చిన గౌరవ ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికా రెడ్డి,గ్రామానికి ఇంతకు ముందే రోడ్ సౌకర్యం పనులు భూమి పూజ చేసిన నెల రోజులకే నారాయణ పేట డిపో నుండి బస్ సౌకర్యం కల్పించిన ఏ మ్మెల్యే, హర్షం వ్యక్తం చేసిన తండా వసూలు గౌరవ MLA చిట్టెం పర్ణిక రెడ్డి గారికి అలాగే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి గారికి డిపో మేనేజర్ గారికి కృత్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు మంచి అలవాట్లు కలిగిఉండాలి

## రాయికల్ ఎస్ఐ సుధీర్రావు



**నేటిసాక్షి, రాయికల్ :** ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుండే మంచి అలవాట్లు కలిగి ఉండాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే అభివృద్ధిలోకి వస్తారని రాయికల్ ఎస్ఐ సుధీర్రావు సూచించారు. మాదకద్రవ్యాల నివారణ అవగాహన వారోత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రగతి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాద్యతగా మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కానిస్టేబుల్ మనోజ్, ప్రగతి హై స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# భారత బౌలర్లనే భారం



## రింకూ సింగ్ వివాహం వాయిదా!

భారత క్రికెటర్ రింకు సింగ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్‌ల పెళ్లి వాయిదా పడింది. మొదట వీరిద్దరూ నవంబర్‌లో పెళ్లి చేసుకోవాలని భావించారు. ఇటీవల ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. ఒక మీడియా నివేదిక ప్రకారం, నవంబర్ నెలలో రింకు సింగ్ బిజీ షెడ్యూల్ కారణంగా పెళ్లి తేదీని మార్చుతున్నారు. ఈ నెలలో లక్నోలో రింకు, ప్రియాల నిశ్చితార్థం జరిగింది, ఇక్కడ వారి రిసెప్షన్‌లో చాలా మంది ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో UP మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, రాజ్యసభ ఎంపీగా ఉన్న జయా బచ్చన్ కూడా ఉన్నారు. ఇప్పుడు అమర్ ఉజాలాలో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, నవంబర్‌లో రింకు సింగ్ బిజీ షెడ్యూల్ కారణంగా పెళ్లిని వాయిదా వేశారు. అమర్ ఉజాలా ప్రకారం, రింకు సింగ్- ప్రియా సరోజ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పుడు పెళ్లి ఫిబ్రవరి 2026లో జరుగుతుందని, పెళ్లి కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. మొదట అనుకున్న ప్రకారం నవంబర్ 19న వివాహ వేడుకల కోసం వారణాసిలోని తాజ్ హోటల్‌ను కుటుంబం బుక్ చేసిందని పేర్కొంది. అయితే, రింకు నవంబర్ నెలలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. కనుక రెండు కుటుంబాలు పెళ్లి తేదీని మార్చవలసి వచ్చింది. తాజ్ హోటల్‌ను ఇప్పుడు ఫిబ్రవరి కోసం మళ్లీ బుక్ చేశారని, అయితే తేదీ ఇంకా వెల్లడి కాలేదని కూడా తెలిసింది. జూన్ 8న రింకు సింగ్, ప్రియా సింగ్‌ల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. నిశ్చితార్థం తర్వాత, రింకు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ షేర్ చేస్తూ, తాను చాలా కాలంగా ఈ క్షణం కోసం ఎదురు చూస్తున్నానని చెప్పాడు. రింకు కొంతకాలం క్రితం IPL 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మరోవైపు, ప్రియా సరోజ్ ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ సీటు నుండి మచిలీషహర్ నుండి ఎంపీగా ఉన్నారు. ప్రియా తండ్రి తుఫానీ సరోజ్ కూడా సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులలో ఒకరు.

### రసవత్తరంగా భారత్, ఇంగ్లండ్ తొలి టెస్ట్
### ఇంగ్లండ్ ముందు 371 పరుగుల లక్ష్యం
### రెండో ఇన్నింగ్స్ లో భారత్ 364లకు ఆలౌట్
### కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ సెంచరీలు



ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న తొలి టెస్టులో నాలుగో రోజు ఆట ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో 90/2తో నాలుగు రోజు ఆటను ప్రారంభించిన టీమ్ఇండియా 364 పరుగులకు ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో (6 పరుగులు) కలుపుకొని మొత్తం 369 పరుగులను సాధించింది. ప్రత్యర్థికి టార్గెట్‌ను నిర్దేశించింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టిన ఇంగ్లాండ్ ఆట ముగిసేసరికి 21/0 స్కోరుతో నిలిచింది. అయితే ఇంగ్లాండ్ విజయానికి ఇంకా 350 పరుగులు అవసరం. కానీ ఇంకో రోజు ఆట మిగిలి ఉండటంతో మ్యాచ్ ఫలితం తేలే అవకాశాలే ఎక్కువ. బౌలర్లు సమష్టిగా రాణించడంపైనే టీమ్ఇండియా విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. కేఎల్ రాహుల్ (137బీ 247 బంతుల్లో 18 ఫోర్లు), రిషభ్ పంత్ (118బీ 140 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీలు బాదారు. దీంతో నాలుగో రోజు రెండో సెషన్ ముగిసేసరికి భారత్ 298/4తో నిలిచి భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ, తొలి ఇన్నింగ్స్ మాదిరిగానే చివర్లలో వంసగా వికెట్లు కోల్పోయింది. పలువురు ప్లేయర్లు నిరాశపరచడంతో 31 పరుగుల వ్యవధిలో ఆరు వికెట్లు చేజార్చుకుని తక్కువ స్కోరుకే ఆలౌటైంది. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 3, జోష్ టంగ్ 3, బషీర్ 2 క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ ఒక్కో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 471, ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌట్ అయ్యాయి. అంతకుముందు 90/2 ఓవర్ నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులకే ఆలౌటైంది. కేఎల్ రాహుల్(247 బంతుల్లో 18 ఫోర్లతో 137), రిషభ్ పంత్(140 బంతుల్లో15 ఫోర్లు, 3 సిక్స్‌లతో 118) సెంచరీలతో రాణించినా.. మిడిలార్డర్, లోయరార్డర్ వైఫల్యం కొంపముంచింది. 31 పరుగుల వ్యవధిలోనే టీమిండియా చివరి 6 వికెట్లు కోల్పోయింది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/80), జోష్ టంగ్(3/72) మూడేసి వికెట్లు తీయగా.. షోయబ్ బషీర్(2/90) రెండు వికెట్లు పడగొట్టాడు. క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ చెరో వికెట్ తీసారు. నాలుగో రోజు ఆట ఆరంభంలోనే టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(8) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఓవర్‌నైట్ స్కోర్‌కు అతను రెండు పరుగులు మాత్రమే జోడించి వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో పంత్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతో ఈ జోడీ ఓపికగా ఆడింది. ఈ క్రమంలో రాహుల్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో భారత్ 153/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో పంత్ దూకుడుగా ఆడగా.. రాహుల్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. 83 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదిన పంత్ అనంతరం భారీ సిక్సర్లతు బాదాడు. మరోవైపు బషీర్ బౌలింగ్‌లో క్విక్ డబుల్ తీసి రాహుల్ 202 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు సెంచరీకి చేరువైన పంత్.. మూడెంకల మార్క్ అందుకోవడానికి కాస్త సమయం తీసుకున్నాడు. షోయబ్ బషీర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఒంటి కన్ను సెలెబ్రేషన్స్‌తో అందర్నీ ఆశ్చర్య పరిచాడు. అనంతరం జోరూట్ వేసిన మరుసటి ఓవర్‌లో 4, 6, 4 బాదాడు. బషీర్ బౌలింగ్‌లో పంత్ (118) భారీ షాట్ ఆడబోయి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 195 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి కరుణ్ నాయర్ రాగా.. రాహుల్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశా డు. దాంతో ఇంగ్లండ్ 298/4 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూ డో సెషన్ ఆరంభంలోనూ రాహుల్, కరుణ్ నాయర్ సాధి కారికంగా బ్యాటింగ్ చేశారు. 46 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని బ్రైడన్ కార్స్ విడదీసాడు. స్టన్నిం గ్ డెలివరీతో రాహుల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో భారత వికెట్ల పతనం మొదలైంది. ఆ వెంటనే కరుణ్ నాయర్.. క్రీస్ వోక్స్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. జోష్ టంగ్ బౌలింగ్ లో శార్దూల్ ఠాకూర్ చెత్త షాట్‌తో వికెట్ పారేసుకోగా.. సిరాజ్, బుమ్రా వంసగా ఔటయ్యారు. జడేజా ఒంటరి పోరాటం చేసే ప్రయత్నం చేయగా.. మరో ఎండ్‌లో అతనికి సహకారం లభిం చలేదు. ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసిన షోయబ్ బషీర్ భారత ఇన్నిం గ్స్‌కు తెరదించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లండ్ 465 పరుగులు చేయడంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. బుమ్రాపైనే ఆధారపడి ఉన్నాయి.

### టీమిండియా అరుదైన ఘనత

ఇంగ్లాండ్‌లో లీడ్స్ వేదికగా జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు కొత్త రికార్డులను సృష్టిస్తోంది. సోమవారం నాలుగో రోజు ఆటలో టీమిండియా అరుదైన ఘనతను సాధించింది. 93 ఏళ్ల భారత టెస్టు చరిత్రలో గిల్ నాయకత్వంలోని జట్టు కొత్త మైలు రాయిని అధిగమించింది. భారత జట్టు 1932లో టెస్టు క్రికెట్ ఆడటం ప్రారంభించింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 93 సంవత్సరాలు గడిచాయి. ఈ కాలంలో టీమిండియా మొత్తం 591 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. కానీ, ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఒకే మ్యాచ్‌లో ఐదుగురు భారత బ్యాటర్లు శతకాలు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఇప్పుడు, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఆ చరిత్ర తిరగరాశారు. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌పై జరుగుతున్న తొలి టెస్టులో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో ఆ ఘనతను సాధించారు. తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (101), శుభ్‌మన్ గిల్ (147), రిషభ్ పంత్ (134) సెంచరీలు చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ (137), పంత్ మళ్లీ 118 పరుగులు బాదేశారు. ఇలా ఒకే టెస్టు మ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్లు శతకాలు చేయడం భారత క్రికెట్ చరిత్రలో తొలిసారి. కాగా, లీడ్స్‌లో జరుగుతున్న టెస్ట్ గిల్‌కు కెప్టెన్‌గా తొలి మ్యాచ్. ఈ మ్యాచ్ గిల్‌కి కెప్టెన్‌గా కలిసి వచ్చి తొలి ఇన్నింగ్స్‌లోనే శతకం కొట్టాడు. అంతేకాకుండా ఐదుగురు సెంచరీలు కొట్టడం ద్వారా తన నాయకత్వంలో జట్టు చరిత్రను సృష్టించింది. మరోవైపు రిషభ్ పంత్ కూడా ఈ మ్యాచ్‌లో మరో అరుదైన రికార్డు సాధించాడు. టెస్టు మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకం బాదిన రెండో వికెట్ కీపర్?గా గుర్తింపు పొందాడు. అంతేకాకుండా, విదేశాల్లో ఈ ఘనత సాధించిన తొలి వికెట్ కీపర్ కూడా పంతే కావడం విశేషం. లీడ్స్‌లో భారత జట్టు ఇంగ్లాండ్‌కు 371 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ వికెట్ కోల్పోకుండా 21 పరుగులు దక్కించుకుంది. ఈ మ్యాచ్ గెలవాలంటే ఇంగ్లాండ్ 350 పరుగులు చేయాల్సి ఉంది. అయితే ఇంగ్లిష్ టీమ్ ఈ లక్ష్యాన్ని చేరుకోవడం అంత సులువు కాదని గత గణాంకాలు చెబుతున్నాయి. గత 77 ఏళ్లలో లీడ్స్?లో 371 పరుగుల లక్ష్యాన్ని చేధించిన టీమ్ ఏదీ లేదు. ఒకవేళ ఇంగ్లాండ్ జట్టు గెలిస్తే మాత్రం 77 ఏళ్ల చరిత్రను తిరిగి రాసినట్లే అవుతుంది.




## సెంచరీతో చెలరేగిన తిలక్ వర్మ

టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ సెంచరీతో చెలరేగాడు. హాంప్‌షైర్ తరఫున కౌంటీ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన తిలక్ వర్మ.. ఎస్సెక్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే శతకాన్ని అందుకున్నాడు. 239 బంతుల్లో మూడెంకల స్కోర్ అందుకొని కెరీర్‌లో ఆరో ఫస్ట్ క్లాస్ సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. సెంచరీ పూర్తయిన వెంటనే సిమన్ హార్మర్ బౌలింగ్‌లో సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ డీన్ ఎల్గర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ దూకుడుగా కాకుండా అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ చేశాడు. చాలా ఓపికగా ఆడాడు. క్రీజులోకి వచ్చి రావడంతోనే హ్యాట్రిక్ బాల్ ఫేజ్ చేసిన తిలక్ వర్మ.. కండిషన్స్ గౌరవిస్తూ ఆచితూచి ఆడాడు. మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించిన తిలక్ వర్మ.. నాలుగో వికెట్‌కు 68, ఐదో వికెట్‌కు 133 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. తిలక్ సూపర్ బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో హాంప్‌షైర్ భారీ స్కోర్ స్కోర్ దిశగా సాగుతోంది. ఇప్పటికే 393 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్సెక్స్ 296 పరుగులు చేసింది. భారత్ తరఫున ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడిన తిలక్ వర్మ.. టెస్ట్ ఫార్మాట్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. భారత్ తరఫున 4 వన్డేలతో పాటు 25 టీ20లు ఆడిన తిలక్.. ఇప్పటి వరకు 18 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. టెస్ట్ క్రికెట్ తన ఫేవరేట్ ఫార్మాట్ అని తిలక్ వర్మ తెలిపాడు. సెంచరీ అనంతరం హాంప్‌షైర్ క్రికెట్ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడాడు. టెస్ట్ క్రికెట్‌లో అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపాడు. 'టీ20ల్లో మూడో ర్యాంక్ సాధించడంతో అందరూ నేను టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ అనుకుంటున్నారు. కానీ నేను మంచి టెస్ట్ బ్యాటర్‌ని. ఈ విషయాన్ని చాలా రోజులుగా చెబుతున్నా. శరీరానికి దగ్గరగా ఆడటం నాకు చాలా ఇష్టం. ఇలా ఆడటం సవాల్‌గా ఉంటుంది.'అని తిలక్ వర్మ తెలిపాడు. హాంప్‌షైర్ తరఫున అతను నాలుగు మ్యాచ్‌లు ఆడనున్నాడు.

## బుమ్రా కంటే షమీనే బెస్ట్ బౌలర్

### టీమిండియా వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తున్నాయి. ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్‌లో బుమ్రా ఐదు వికెట్లతో సత్తా చాటాడు. మిగతా బౌలర్లంతా విఫలమైన ఫ్లాట్ వికెట్‌పై వైవిధ్యమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే బుమ్రా టీమిండియా కోహినూర్ అని ఒకరంటే.. వరల్డ్ బెస్ట్ పేసరని మరొకరు ప్రశంసించారు. భారత దిగ్గజ పేసర్ కపిల్ దేవ్ కంటే కూడా బుమ్రా అత్యుత్తమ పేసర్ అని కొనియాడారు. కానీ టీమిండియా వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా మాత్రం భిన్నమైన వ్యాఖ్యలు చేశాడు. బుమ్రాలో ప్రత్యేకమైన బౌలింగ్ నైపుణ్యం ఉన్నప్పటికీ.. సీమ్ పొజిషన్ విషయంలో మహమ్మద్ షమీనే అత్యుత్తమమని చెప్పాడు. షమీ సీమ్ పొజిషన్‌కు బుమ్రా దగ్గరకు కూడా రాలేదని తెలిపాడు. కానీ షమీ లేజీ బౌలరని, ఫిట్‌నెస్‌ను కాపాడుకోలేక జట్టుకు దూరమయ్యాడని అభిప్రాయపడ్డాడు. మహమ్మద్ షమీ 64 టెస్ట్ మ్యాచ్‌ల్లో 229 వికెట్లు పడగొట్టాడు. సీమ్ పొజిషన్‌తో పాటు రివర్స్ స్వింగ్‌ను షమీ అద్భుతంగా రాబడుతాడని చెప్పాడు. 'బుమ్రా ప్రతిభావంతుడు. ప్రత్యేకమైన బౌలర్. కానీ సీమ్ పొజిషన్ విజయానికి వస్తే.. భారత్‌లో షమీని అధిగమించే బౌలర్ లేడు. కానీ షమీ కాస్త లేజీ. ఫిట్‌నెస్‌పై అతను మరింత ఫోకస్ పెట్టాలి. ఇదే విషయాన్ని ఒకసారి నేను అతనికి చెప్పాను. మరింత వేగంగా బౌలింగ్ చేసేందుకు ఫిట్‌గా మారాలని సూచించాను. ఇప్పటికే తాను వేగంగా బౌలింగ్ చేస్తున్నానని సమాధానం చెప్పాడు. షమీ రివర్స్ స్వింగ్‌ను కూడా అద్భుతంగా రాబడుతాడు.' అని చతేశ్వర్ పుజారా చెప్పుకొచ్చాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత గాయంతో జట్టుకు దూరమైన మహమ్మద్ షమీ 14 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో షమీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున దారుణంగా విఫలమయ్యాడు. టెస్ట్ మ్యాచ్‌లకు కావాల్సిన ఫిట్‌నెస్‌ను షమీ సాధించలేకపోయాడు. దాంతో ఇంగ్లండ్ పర్యటనకు షమీని బీసీసీఐ ఎంపిక చేయలేదు. జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలు ఈ పర్యటనకు ఎంపికయ్యారు. కానీ బుమ్రాకు అండగా మరో ఎండ్‌లో రాణించలేకపోతున్నారు.



## జేక్ ఫ్రేసర్ మెక్‌గుర్క్ సిక్సర్ల సునామీ

ఐపీఎల్‌లో అట్టర్ ఫ్లాప్ పెర్ఫార్మన్స్.. వెర్రిపప్పగా మారి ప్లేయింగ్ ఎలెవన్ నుంచి బయటకు వచ్చాడు. అయితే ఇప్పుడు సీన్ మారింది. వేరే విదేశీ లీగ్‌లో రచ్చలేపుతున్నాడు. సిక్సర్ల సునామీ సృష్టించి.. బౌలర్లను బెంబేలెత్తిస్తున్నాడు. మరి ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరంటే.? అతడెవరో కాదు.. జేక్ ఫ్రేసర్ మెక్‌గుర్క్. ఢిల్లీ క్యాపిటల్స్ సుమారు రూ. 9 కోట్లు ఖర్చుపెట్టి మెక్‌గుర్క్‌ను అట్టిపెట్టుకుంది. ఓపెనర్‌గా తమ జట్టుకు పరుగుల వరద పరిస్తాడని ఊహించింది. కానీ ఆ ఆశలన్నీ అడియాశలు అయ్యాయి. పేలవ ప్రదర్శన కనబరిచి జట్టు నుంచి బయటకొచ్చాడు. ఇక ఇప్పుడు అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్‌లో దుమ్ములేపుతున్నాడు. శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న మెక్‌గుర్క్.. మిడిలార్డర్‌లో పరుగులు రాబట్టుతున్నాడు. మొన్న ఎంఐ న్యూయార్క్‌తో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్ షార్ట్(91)కు సహకారం అందించిన మెక్‌గుర్క్(64) మెరుపు అర్ధసెంచరీ రాబట్టాడు. మొత్తంగా 64 పరుగులు చేసిన మెక్‌గుర్క్.. ఈ ఇన్నింగ్స్‌లో 1 ఫోర్, 7 సిక్సర్లు బాదాడు. ఒక్క ఈ మ్యాచ్‌లో మాత్రమే కాదు.. మొత్తంగా ఐదు మ్యాచ్‌లు ఆడిన మెక్‌గుర్క్.. 194.06 స్ట్రైక్‌రేటుతో 6 ఫోర్లు, 20 సిక్సర్లతో 196 పరుగులు చేశాడు. టీ20ల్లో తన సత్తాను మరోసారి చాటుకున్నాడు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..







## హిందీలో మజ్దూర్‌గా వస్తున్న రజనీకాంత్

తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి తాజాగా హిందీలో టైటిల్‌ను మార్చారు మేకర్స్. హిందీలో ఈ సినిమాను 'మజ్దూర్' అనే పేరుతో తీసుకురాబోతున్నట్లు సమాచారం. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు అని అర్థం. అయితే కూలీ అనే టైటిల్ బాగానే ఉన్నప్పటికి పేరు మార్చడంపై చాలా మంది నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గతంలో వచ్చిన అమితాబ్ బచ్చన్ కూలీ (1983), గోవిందా కూలీ నెం. 1 (1995), వరుణ్ ధావన్ కూలీ నెం. 1 (2020) వంటి చిత్రాల కాపీరైట్ సమస్యల వల్లే ఈ పేరు మార్పు జరిగిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి.



## అనుపమ మూవీకి సెన్సార్ కష్టాలు

మలయాళ నటులు అనుపమ పరమేశ్వరన్, కేంద్రమంత్రి సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను కాస్మోస్ ఎంటర్‌టైనమెంట్స్ నిర్మిస్తుండగా.. శృతి రామచంద్రన్, మాధవ్ సురేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జూన్ 27 ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ అభ్యంతరం వలన సినిమా వాయిదా పడినట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో బాధితురాలి పాత్రకు జానకి అని దైవ సంబంధమైన పేరుని పెట్టడంపై ముంబై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చిత్రంలో జానకి అనే పేరుతో ఓ మహిళ అత్యాచార బాధితురాలిగా న్యాయపోరాటం చేస్తుందని, అయితే 'జానకి' అనేది సీతాదేవికి మరో పేరు కావడంతో, అలాంటి పేరును అత్యాచార బాధితురాలికి పెట్టకూడదని సెన్సార్ బోర్డు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో స్పందిస్తూ, జూన్ 27న విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడిందని ధృవీకరించారు. ఈ నిర్ణయంపై మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ కేరళ జనరల్ సెక్రటరీ బి. ఉన్నికృష్ణన్ సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని విమర్శించారు. దేవుళ్ల పేర్లు కలిగిన పాత్రలకు ఇటువంటి నిబంధనలు పెట్టడం విడ్డూరంగా ఉందని, ఇది కళాత్మక స్వేచ్ఛను అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఇలాంటి నిబంధనలు ఉంటే, హిందూ మతానికి చెందిన పాత్రలకు పేర్లు ఎంపిక చేసుకోవడం చాలా కష్టమవుతుందని ఆయన ప్రశ్నించారు. తిరువనంతపురంలోని ప్రాంతీయ సెన్సార్ కార్యాలయం ఈ చిత్రానికి జ/ం సర్టిఫికేట్ జారీ చేసినప్పటికీ, ముంబైలోని ప్రధాన కార్యాలయం ఈ టైటిల్‌ను మార్చాలని డిమాండ్ చేయడంతో ఈ సమస్య తలెత్తింది. పేరు మార్చాల్సి వస్తే, సినిమాలోని అనేక సంభాషణలను కూడా మార్చాల్సి వస్తుందని మేకర్స్ ఆందోళన చెందుతున్నారు.



## మీనాకుమారి బయోపిక్‌లో కియారా అద్వానీ



బాలీవుడ్‌లో మళ్లీ బయోపిక్‌ల ట్రెండ్ జోరుగా కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మరో బయెపిక్ తెరమీదకి రాబోతుంది. దివంగత నటి, 'ట్రాజెడీ క్వీన్'గా ప్రసిద్ధి చెందిన మీనా కుమారి జీవితం ఆధారంగా ఒక బయోపిక్ రాబోతున్నట్లు తెలుస్తుండగా.. ఈ చిత్రంలో కియారా అద్వాణీ మీనాకుమారి పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అలనాటి 'ట్రాజెడీ క్వీన్' మీనా కుమారి గురించి సినీ ప్రియులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'బైజుబావ్రా', 'పాకీజా' వంటి క్లాసిక్ చిత్రాలతో భారతీయ సినిమా చరిత్రలో తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మీనా కుమారి. ఆమె జీవితంలో దాగి ఉన్న భావోద్వేగాలు, బాధలు, కీర్తి, ప్రేమ.. ఇలా అన్నీ వెండితెరపై మరోసారి ప్రతిభావంతంగా ఆవిష్కరిం చేందుకు బాలీవుడ్ సిద్ధమవుతోంది. ఈ భారీ బయోపిక్‌కు ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా స్వయంగా నిర్మించి, దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మనీష్, ఇప్పుడు సినిమా దర్శకత్వంలో అరంగేట్రం చేయనుండగా, ఆయన తొలి చిత్రమే 'మీనా కుమారి' బయోపిక్ కావడం విశేషం. తాజా సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్టాత్మక బయోపిక్‌లో కియారా అద్వాణీనే కథానాయికగా ఎంపికైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మీనా కుమారి పాత్రలో నటించేందుకు పలువురు హీరోయిన్‌లు ఆసక్తి చూపినప్పటికీ, ఆ పాత్రకు అవసరమైన భావోద్వేగం, విలువ, గంభీరత కియారా నుంచే రావచ్చని చిత్ర బృందం బలంగా నమ్ముతోందట. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు తుది దశలో ఉన్నాయని, దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుందని కియారా సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

## షో టైమ్ ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యువ నటుడు నవీన్ చంద్ర, పోలిమేర ఫేం కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'షో టైమ్'. ఈ సినిమాకు మదన్ దక్షిణామూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. నరేష్, రాజా రవీంద్ర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అనుకోకుండా మర్డర్ చేసిన నవీన్ చంద్ర కామాక్షి దంపతులు.. ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డారు అనే కథతో ఈ సినిమా రాబోతుంది.

## లవ్‌లో త్రిష!?



ఓ స్టార్ హీరోతో హీరోయిన్ త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. సదరు హీరోతో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో త్రిష పంచుకుంటూ బర్త్‌డే విషెస్ తెలియజేయడం, అదే ఫొటోను ఆమె తల్లి షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీ జోడించడం అందుకు కారణం. ఆ రూమర్స్‌పై త్రిష పరోక్షంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రేమపై పోస్టు పెట్టారు. పూర్తిగా ప్రేమలో మునిగిపోతే, అది కొందరిని తికమక చేస్తుందని పేర్కొన్నారు. తాజాగా కోలీవుడ్ హీరోయిన్ త్రిష చేసిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో రచ్చకు కారణమైంది. జూన్ 22న విజయ్ బర్త్ డే సందర్భంగా హ్యాపీ బర్త్ డే బెస్టెస్ట్ అని హగ్ సింబల్ జత చేసి విజయ్ తో పక్క పక్కనే కూర్చున్న పిక్ షేర్ చేసింది త్రిష. అంతేనా ఈ ఫోటోకు త్రిష తల్లి సైతం లవ్ సింబల్స్ జోడించి ఇన్ స్టా స్టోరీ పెట్టింది. దాంతో త్రిష, విజయ్ మధ్య లవ్ అఫైర్ ఉందని నెటిజన్స్ వీరిని లవర్స్ గా కన్ఫామ్ చేసారు. ఈ ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని చాలా కాలం వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఈ ఇద్దరు ఎప్పుడు వాటిని ఖండించలేదు. విజయ్ అండ్ త్రిష లవ్ బర్డ్స్ అంటూ ఇప్పటి నుండే కాదు.. ఎప్పటి నుండో గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇద్దరూ కలిసి జర్నీ చేయడం, కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని కన్ఫర్మ్ చేస్తున్నారు నెటిజన్లు. రీసెంట్లీ గుడ్ పీపుల్, గుడ్ టైమ్స్ అంటూ ఓ పోస్ట్ పెట్టింది త్రిష. బర్త్ డే రోజు విజయ్ కుక్క పిల్లని ఎత్తుకున్న ఫోటో షేర్ చేసింది. కుక్క పిల్లను ఈ ఏడాదే ఫిబ్రవరిలో త్రిష దత్తత తీసుకుంది. అంటే ఆ ఫోటో రీసెంట్ గా తీసుకుంది. ఇద్దరు కలిసి త్రిష ఇంట్లో పార్టీ చేసుకున్నారన్న టాక్ నడుస్తోంది. త్రిష, విజయ్ 2004లో గిల్లీ సినిమాలో తొలిసారి జతకట్టారు. 2006లో ఆదితో పాటు రీసెంట్లీ లియోలోను కలిసి నటించారు. తన 25 సంవత్సరాల కెరీర్లో ఇప్పటి వరకు స్పెషల్ సాంగ్ చేయని త్రిష గోట్‌లో విజయ్ కోసం నర్తించింది. దీంతో ఈ ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ అనే చర్చకు బలం చేకూరింది.


Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...


## విద్యార్థులకు నోట్బుక్స్ పంపిణీ



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం భూపతిపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశ్రి సొసైటీ వ్యవస్థాపకులు, - అధ్యక్షులు పూర్ణికిషోర్ కుమార్తె పూర్విక రామ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు 782 నోట్‌బుక్స్, 400 పెన్సిల్స్, 100 పెన్లు, 200 సార్ప్నర్స్, 200 ఎరేసర్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సంది రెడ్డి తిరుపతి రెడ్డి, పంచిరి విజయ్, మోతే అంజయ్య, జక్కుల చంద్రశేఖర్, వెంకటేష్, రోహిత్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, మారుతి, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

## లోక్యా నాయక్ తండాలో పస్కా పండుగ



**నేటిసాక్షి, రాయికల్ :** పాడి పంటలు, పిల్లా పాపలు, పశు సంపద చల్లంగా ఉండాలని ఆ జగదంబాను కొలిచే గిరిజనుల తొలి పండుగ పస్కాను మంగళవారం రాయికల్ మండలం లోక్యానాయక్ తండాలో గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. గిరిజనుల సాంప్రదాయ ప్రకారం వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని తండా పెద్దలంతా జగదంబ మాత సేవలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో ప్రజలు ఆలయాలకు చేరుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండాకు చెందిన ప్రజా గాయకులు గంగాధర్ నాయక్, గిరిజన శక్తి జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్, రత్తిలాల్ నాయక్, మోతిలాల్ నాయక్, రాజు నాయక్ ,తిరుపతి నాయక్, బలరాం నాయక్ ,దేవుల నాయక్, మంగ్యా నాయక్, భూమ నాయక్, తిరుపతి నాయక్, బాపురావు నాయక్, రవి నాయక్, రవి నాయక్, మంగీలాల్ నాయక్, రమేష్ నాయక్, మురళి నాయక్, సామ్యా నాయక్ , ధర్మీబాయి, జూలీ భాయ్, లక్ష్మీబాయి, సరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**నేటి సాక్షి. కొడిమ్యాల 24.జూన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందని మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పర్యటించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. తెలిపారు అప్పారావుపేట గ్రామానికి చెందిన పొన్నం హన్మంతు అలాగే నాచుపల్లి గ్రామానికి చెందిన బొడ్డేలి నాయకయ్య ఇటీవల అనారోగ్యంతో మ-రణించగా వారికి రైతు భీమా పధకం ద్వారా ప్రభుత్వం ఇచ్చే ప్రమాద భీమా సహాయం 5,00,000/- రూపాయల ప్రొసీడింగ్ పేపర్లను అందించారు తధానంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లకు సంబందించిన 22,02,552/- విలువగల 22 చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

### రాయికల్ లో సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**నేటిసాక్షి, రాయికల్ :** సకాలంలో రైతు భరోసా అందించిన రేవంత్ సర్కార్ తీరును హార్షిస్తూ రాయికల్ లో మంగళవారం రైతులతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. రాయికల్ శివాజీ విగ్రహం వద్ద సిఎం రేవంత్రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి లక్ష్మన్కుమార్, మాజీ మంత్రి జీవన్రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. తమది రైతు ప్రభుత్వమని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేసారు.

# యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

- మాదక ద్రవ్యతిరేక వారోత్సవాలు
- డ్రగ్స్ వాడితే కఠిన చర్యలుల
- ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల పట్టణం గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం గద్వాల పట్టణ కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా వాహన తనికి నిర్వహించి వాహనదారుల చేత ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకంతో జీవితం, ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా దెబ్బతింటాయని, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ దూరంగా ఉంచాలన్న సంకల్పంతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పొగకు, కైని,గుట్కా వంటి పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు తీసుకో వడం వల్ల భవిష్యత్ సర్వనాశనమవుతుం దన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని, మాదక ద్రవ్యాల రహిత సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్, సుధాకర్ శివకుమార్, యూగేందర్,విష్ణు,

# ఫోక్సో చట్టాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించండి

### స్కూల్స్ మరియు కాలేజీలలో ఫోక్సో చట్టాల పైన విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించండి

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రటరీ శీను మాట్లాడుతూ నేటి సమాజం విద్యార్థులు నేటి యువత చెడు దారిలో వెళ్లకుండా వారికి కనీసమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి స్కూలు మరియు కాలేజీలలో వాళ్లకు ఫోక్సో చట్టాల పైన అవగాహన కల్పించాలి లేకపోతే యువత చెడుదారుల్లో వెళ్లి కేసులలో బందీలవుతున్నారు ఇప్పటికే ఎంతోమంది మన జిల్లాకు సంబంధించిన విద్యార్థులు చాలా మంది పోక్సో చట్టాల పైన అవగాహన లేక జైల్లో బందీలుగా ఉన్నారు వారికి సరైనటువంటి అవగాహన లేకపోవడం వాళ్లకు సరైనటువంటి నిర్ణయాలను వాళ్ల నిర్ణయం తీసుకోకపోవడం పల్లెల్లో ఉన్న తల్లిదండ్రులకు కూడా అవగాహన లేకపోవడం ఇలాంటి ఎన్నో కారణాలవల్ల నేటి యువత అవగాహన లేక చట్టాల పైన సరైనటువంటి పట్టు లేక ఎంతో మంది విద్యార్థులు తమ భవిష్యత్తులో చదవాల్సిన టైం లో చెడుదారుల్లో వెళ్లి ఎంతోమంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు కాబట్టి ఉపాధ్యాయులు దయచేసి తమ తమ స్కూళ్లలో మరియు కాలేజీలలో విద్యార్థులకు మొదటిగా ఫోక్సో చట్టాల పైన అవగాహన కల్పించి వాళ్లకు విద్యను నేర్పించే విధంగా ప్రతి ఒక్కరూ సహాయపడాలని వాళ్ళని చెడుదారుల్లో వెళ్ళనివ్వకుండా నీ విద్యార్థులు మీ స్టూడెంట్స్ కాబట్టి అది మీరు బాధ్యతగా తీసుకొని వాళ్ళను రేపటి భవిష్యత్తులో ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దడం తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే బాధ్యత కాబట్టి విద్యార్థులు విద్య నేర్పిన ఉపాధ్యాయులను దైవంగా పోలుస్తారు కాబట్టి దయచేసి సరైనటువంటి అవగాహన చెడు దారుల్లో వెళ్ళనివ్వకుండా వాళ్లను ఉత్తీర్ణులుగా చేయాలని స్కూల్స్ ఉపాధ్యాయులను మరియు కాలేజీ ప్రిన్సిపల్, లెక్చలేరులను, ప్రతి ఒక్కరూ తమ తమ స్కూల్స్ కాలేజీలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాము...



# విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

### డ్రగ్స్ కు దూరంగా ఉండాలంటూ విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిదవ తరగతి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డ్రగ్స్ పై పోలీసులు అవగాహన కల్పిస్తూ అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డ్రగ్స్ అనేది ఒక చెడు అలవాటు అని దానికి అందరూ దూరంగా ఉండాలని, డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యం దెబ్బతీస్తుందని నిండు జీవితాలు పాడవుతాయని తెలిపారు. అలాగే పోస్టర్ను తయారు చేయడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలలో ముగ్గురు విద్యార్థులు గెలుపొందారు ఎ.మానస ప్రథమ బహుమతి, పి. వైశాలి ద్వితీయ బహుమతి, బి.అక్షిత తృతీయ బహుమతి పొందారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పీ. కే. రామయ్య, లక్ష్మీనారాయణ పాఠశాల సిబ్బంది లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పేదలకు అన్యాయం

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి మే 24 :** కాగజ్ నగర్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని గుంటూరు కాలనీలో పేదల ఇళ్లను సందర్శించిన ఆయన, నిరుపేదలకు ఇళ్లు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అక్రమంగా మంజూరు చేశారని విమర్శించారు. గుంటూరు కాలనీలో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, కనీస మౌలిక సౌకర్యాలు లేకపోవడం, వర్షపు నీరు రోడ్లపై నిలిచి పోవడం వంటి సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందుల కు గురి చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవకతవకలపై బాధ్యులను ఉపేక్షించబోమని, పేదలకు న్యాయం జరిగేలా పోరాడుతామని డాక్టర్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యల ను పరిష్కరించి, నిజమైన లబ్ధి దారులకు ఇళ్లు అందేలా ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# చెన్నూర్ లో రైతు భరోసా సంబరాలు

**నేటి సాక్షీ చెన్నూర్ టౌన్:** చెన్నూరు నియోజకవర్గంలో చెన్నూరు పట్టణం లో రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రోజులలో 9వేల కోట్ల రూపాయలు 70లక్షల మంది రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ కి మన కార్మిక , గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి గకీ పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ కు చెన్నూర్ క్యాంప్ కార్యాలయం లో వారి పొటోలకు పాలాభిషేకం చేశి నాయకులు మట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతునూ రాజుగా చూడాలనే సంఖల్పం తో ముందుకు నడుస్తుంది అనీ, ఇది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం ఒక్క లక్ష్యం అనీ మొన్న రెండు లక్షల వరకు అప్పుగా ఉన్న రైతు లకు రుణమాఫీ చేసి ఇప్పుడు రైతు భరోసా కింద రైతు లా ఖాతాల్లో డబ్బులు వేసి రైతు లకు వర్షాకాలంలో వేసే పంట పెట్టుబడి సాయం నికి ఉపోయోగ పడుతుంది అనీ రైతులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజవంతం చేశారు



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి

## 31 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి బక్కని రవి మాదిగ

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని గొల్లూరు మరియు దుబ్బచర్ల గ్రామాలలో మాదిగ చైతన్య సమావేశాలలో ఎమ్మార్పీఎస్ మండల్ ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది రవి మాదిగ మాట్లాడుతూ... కులాలుగా చైతన్యం కావాలి - సమూహంగా ఏకం కావాలి. ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్రబిందువు. జాతిని నడిపించాం.. గెలిపించాం ఇగ సమాజాన్ని నడిపిద్దాం.. రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దాం.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ.ఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు మహేశ్వరం మండల పరిధిలోని గొల్లూరు, దుబ్బచర్ల గ్రామాల్లో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి రఘువరన్ మాదిగ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న "రాగల్ల ఉపేందర్ మాదిగ" మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు.వారికి కావాల్సినంత



ప్రోత్సాహాన్ని సహకారాన్ని మందకృష్ణ మాదిగ అందించారు. అందువల్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని అన్నారు. ఈ ఫలితాల అన్ని వర్గాలు పొందుతున్నారని అన్నారు. అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు. మూడు దశాబ్దాలుగా ప్రజల గొంతుకగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజల హృదయాల్లో నేటికి సజీవంగా బ్రతికున్న ఏకైన ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని, పోరాటాల ద్వారా జాతిని నడిపించాం.. గెలిపించాం, ఇగ సమాజాన్ని నడిపిద్దాం.. రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దామని, అందుకు నిర్మాణాత్మకంగా బలపడి పీడింపబడుతున్న వర్గం పక్షాన అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా దేశవ్యాప్త ఉద్యమంతో ముందుకు సాగుదామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతనమై మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మహజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో అన్ని కులాల సమక్షంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని, ఉద్యమానికి సహకరించిన ప్రతి వ్యక్తికి కృతజ్ఞత గా సన్మానించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ దుబ్బచర్ల గ్రామ కమిటీ. గ్రామ అధ్యక్షులు: ఎర్ర శ్రీధర్ మాదిగ ఉపాధ్యక్షులు:- నడ్డి అరవింద్ మాదిగ ఎర్ర రాజు మాదిగ ప్రధాన కార్యదర్శి: పోట్టగళ్ళ జయరాజు మాదిగ కార్యదర్శి:- నరసింహ మాదిగ సహాయ కార్యదర్శి: నడ్డి నరేష్ మాదిగ ప్రచార కార్యదర్శి: జుట్టు రమేష్ మాదిగ కోశాధికారి: అంబేద్కర్ మాదిగ సలహాదారులు:- ఎర్ర జగన్ మాదిగ, పోట్టగల శేఖర్ మాదిగ ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీఅధ్యక్షులు :- నడ్డి సాయికుమార్ మాదిగ ఉపాధ్యక్షులు:- పోట్టగల్ల రాజేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి: గాదేకాటి మధు మాదిగకార్యదర్శి : బన్నీ మాదిగ ఎం వై ఎస్ యువసేన కమిటీఅధ్యక్షులు:- నడ్డి శామ్యూల్ రాజు మాదిగ ఉపాధ్యక్షులు:- పొట్టగల రాజేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి: నడ్డి సురేష్ మాదిగ ఎమ్మెస్ పి కమిటీఅధ్యక్షులు:- నడ్డి గోపాల్ మాదిగ ఉపాధ్యక్షులు:- జె. రమేష్ మాదిగ మరియు అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధన్వాడలో పాలాభిషేకం

## రైతు భరోసాపై సంబరాలు

**నేటి సాక్షి, నారాయణపేట,జూన్ 24 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసింది. అంటే ఇప్పటివరకు రూ, 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర



ప్రభుత్వానికి అలాగే తెలంగాణ మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్ సభ పక్షనేత శ్రీ రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి గారి కి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన, రైతుల పక్షాన ప్రత్యేకమైన అభినందనలు మరియు ధన్యవాదాలు తెలుపుతూ టపాసులు పేల్చి పాలాభిషేకం చేశారు. దన్వాడ మండల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సృజన ఆత్మహత్య కు గల కారణాలు వెల్లడించాలి

## కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలి

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** రాయచోటి టౌన్ మిట్టవాండ్లపల్లి కి చెందిన సృజన ఆత్మహత్య కు గల కారణాలు పోలీస్ లు వెల్లడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం నాయకులు సృజన తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించి సృజన ఆత్మహత్య కు గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఉత్తప్ప కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలను మీడియాకి వివరించారు.ఈ సందర్బంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఉత్తప్ప, తారకరత్న రెండు కుటుంబాలు మిట్టవాండ్ల పల్లి లో నివాసం ఉండే దూరపు బంధువులని తెలిపారు. వీరి మధ్య రెండు సంవత్సరాల ముందు చిన్న తాగా దాలు ఉంటే తారకరత్న దారి కాచి ఉత్తప్ప ను కొట్టాడని, అక్కడున్న స్థానికులు అడ్డుకోవడం తో ఉత్తప్ప కు తారకరత్న నుండి ప్రాణాపాయం తప్పిందని పోలీసులు తారకరత్న మీద బైండోవర్ కేసు చేశారన్నారు. తారక రత్న పేరుకు ఇంజినీరింగ్ చదివినా అలవాట్లు మరియు కొంతమంది అల్లరిమూకల్తో తిరిగేవాడని వాళ్ల పెద్దమ్మ తో కూడా ఘర్షణలు జరిగాయని తమ విచారణ లో వెల్లడి అయిందన్నారు. అయితే రెండు సంవత్సరాల నుండి అప్పటి ఘటన మనసులో పెట్టుకున్న తారకరత్న సృజన ఆత్మహత్యకు రెండు రోజుల ముందు కూడా ఉతప్ప మీద



అటాక్ చేసి భయబ్రాంతులకు గురించేసి అటు ఉతప్ప ను ఆమె కుమార్తె సృజన ను బయపెట్టినట్లు బాధితులు తెలిపారు. కొంతమంది సృజనకు ఫోన్ చేసి మీ నాన్న కత తేలు స్తామని బెదిరించిన విషయాన్ని స్వయంగా ఉతప్ప వెల్లడించారని ఇటీ వల పది పాస్ అయిన సృజన డాక్టర్ కావాలనుకున్నట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. సున్నిత మనుస్కురాలు అయిన భయబ్రాంతులకు లోనై ఆత్మహత్య చేసుకున్నట్లు బావిస్తున్నామని అయితే ఫోన్ కాల్ ఆధారంగా మరింత విచారణ చేసి సృజన ఆత్మహత్యకు కారణాలు వెల్లడించాలని తెలిపారు. సృజన మరణంతో తారకరత్న మీద కేసు పెట్టిన కారణంగా జైలు నుండి వచ్చిన తర్వాత ఉతప్ప కుటుంబాన్ని లేకుండా చేస్తానని తారకరత్న చెప్పినట్లు ప్రచారం జరుగుతోందని ఒక వైపు బిడ్డను కోల్పోయి బాధలో ఉన్న కుటుంబానికి వచ్చే బెదిరింపుల నివారించి వారికి పోలీసులు అండగా నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఉతప్ప కుటుంబసభ్యులతో పాటు సిపిఎం నాయకులు రామాంజులు రామచంద్ర లు పాల్గొన్నారు

# కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## జి హెచ్ఎం గుడిపాటి కోటయ్య.

**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్:** కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జప్తి వీరప్పగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం నందు మంగళవారం పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో ప్లేటు, వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు, పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రపటాలను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల బాగు కోసం కస్తూరి ఫౌండేషన్ గత పది సంవత్సరాలు గా కృషి చేస్తుంది అని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం విద్యార్థుల అవసరాలను దృష్టి యందుంచుకొని వారికి



సహకరించడం అభినందనీయ మని దాతల సహకారంతో విద్యార్థులు మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని, విద్యార్థులు దాతల సహకారంతో బాగా చదువుకుని అభివృద్ధిలోకి వచ్చి మీరు చదివిన పాఠశాలకు ఎంతో కొంత సహకారం అందించాలని, అప్పుడే దాతల సేవలకు ప్రతిఫలం లభించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాసరెడ్డి, డి.జలరాం, యన్. చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు

# రైతు వేదికల్లో రైతు భరోసా సంబరాలు




**నేటి సాక్షి రామడుగు (పురాణం సంపత్) :** రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు గాను మంగళవారం రామడుగు మండలంలోని అన్ని రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తో రైతులు ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలో 13,671 మంది రైతులకు నిధులను వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుల రాజ్యమే కాంగ్రెస్ రాజ్యం

## ముఖ్యమంత్రికి పాలాభిషేకం



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి మే 24:** కోముంరంభీమ్ జిల్లా పెంచికల్ పేట్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు రైతు భరోసా నిధులు జమ చేసినందుకు తెలంగాణ రైతంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘనత సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అని అన్నారుఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు సముద్రాల సరిత రాజన్న బెజ్జం మాజీ ఎంపీపీ సిరిపురం మంజుల సదాశివ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ భక్తు రామచందర్ మాజీ సర్పంచ్ చంద్రమౌళి శంకర్ గౌడ్ ఇలియాస్ పాముల నందు అతహ బేగ్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# తెరుచుకున్న రుద్రారం ప్రాథమిక పాఠశాల



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్:** రెండు సంవత్సరాలుగా మూతబడిన మిర్యాలగూడ మండలం రుద్రారం ప్రాథమిక పాఠశాల తిరిగి మంగళవారం మండల విద్యాధికారి బాలు నాయక్ చొరవతో తిరిగి ప్రారంభించబడింది. పిల్లలు నమోదు లేదనే కారణంతో దాదాపుగా రెండు సంవత్సరాలు మూతపడింది తిరిగి గ్రామ పెద్దల సహకారం తో పదిమంది విద్యార్థులతో ప్రారంబించి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించడం తో పాటు మధ్యాహ్న భోజన ఏజెన్సీని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాధికారి బాలునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కలిగి ఉన్నాయి. మంచి విద్యార్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్య, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమ పోస్టర్ విడుదల




**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జూన్ 24 :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఎడిసి ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో టిజిఏఎన్.బి.సిఐ రామ్ ప్రసాద్, ఎస్ ఐ చెన్నరాయుడు, రాజేష్ తదితర మాదకద్రవ్య వినియోగ నిరోధక అధికారులు పాల్గొన్నారు. వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ ని సందర్శించి విద్యార్థులకు పర్యవసనాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమం తాలూకూ పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, ఎడిసి సమన్వయ కర్త డా.ఆర్ చంద్రసాగర్, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, పి.విజయ్ కుమార్, డా.విశ్రీనివాసరావు, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్ యమున తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...

11 బుధవారం 25 జూన్ 2025


# తిరుపతి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక

**స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ప్రొఫెసర్లతో సమావేశమైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రానున్న ఐదేళ్లలో తిరుపతి జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళు తున్నామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. తిరుపతి జిల్లా అభివృద్ధిపై విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యాలయం ప్రొఫెసర్లతో మంగళవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తుడా చేపడుతున్న ప్రాజెక్టులను, అభివృద్ధి పనులను తెలియజేశారు. భవిష్యత్తులో తిరుపతి జిల్లా వ్యాప్తంగా తుడా చేపట్టదలచిన ప్రాజెక్టులను వివరించారు. తుడాభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లను కోరారు. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ తుడా భివృద్ధిలో తాము భాగస్వామ్యం అవుతామని తుడాకు కావలసిన సహాయ సహకారాలను తమ విద్యాలయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ రైల్వేస్టేషన్ లు, జాతీయ రహదారులు, సముద్ర మార్గం కూడా ఉ ందని వీటిని సద్వినియోగం చేసుకుంటూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు తిరుపతి జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలియజేశారు. అంతకు మునుపు విద్యాలయం ప్రొఫెసర్లు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని సాదనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిస్ట్రక్చర్ విద్యాలయం ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అయోన్, ఆర్కిస్ట్రక్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, ప్రణాళిక విభాగాధిపతి డాక్టర్ ప్రశాంత్ వర్ధన్, అర్బన్ డిజైన్ కోఆర్డినేటర్ డాక్టర్ కార్తీక్, స్కాలర్ సుమంత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా నాడు వైఎస్ - నేడు రేవంత్ రెడ్డి



- **రైతు సంక్షేమంలో.. రాజీ లేదు...!**
- **67.01 లక్షల రైతులకు రూ.8,284.66 కోట్లు జమ**
- **సన్న సాగుకు 500 మద్దతు ధర**

**నేటి సాక్షి, రాయికల్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంలో రాజీ లేకుండా రైతంగానికి అండగా ఉన్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద సకాలంలో రైతు భరోసా విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ రైతులు, కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం, టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాల మధ్య కూడా రైతు సంక్షేమంలో రాజీ లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.గత ఏడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 67.01 లక్షల మంది రైతులకు రూ.8,284.66 కోట్లు నిధులు ఆయా రైతు ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. సన్న వడ్లకు 500 బోనస్, రు-ణమాఫీ,ఉచిత విద్యుత్తు,మార్క్ ఫెడ్ ద్వారా పంట సేకరణ వంటి చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రాజ్యాన్ని నిర్మిస్తుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిన ప్రతిపక్షాలు దురుద్దేశంతో విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ ,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు ఎద్దండి భూమారెడ్డి, తంగేళ్ల రమేష్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, కోడిపెల్లి ఆంజనేయులు, సింగని రమేష్, రాము, పరాచ శంకర్, కడకుంట్ల నరేష్,మండ రమేష్, రాకేష్ నాయక్, తలారి రాజేష్, మురళి, భూమా గౌడ్, రాజారెడ్డి, కిరణ్, సాగర్, రాజేష్, సంతోష్, రాజేందర్, రవీందర్, రాజశేఖర్, నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి క్షీరాభిషేకం

**రైతు భరోసా సంబరాలలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి క్షీరాభిషేకం చేసినగద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వైఎస్ఆర్ చౌక్ నందు రైతు భరోసా సంబరాలలో భాగంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం గద్వాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రివర్యులు, ఇంచార్జ్ సరితమ్మ చిత్రపటాన్నికి క్షీరాభిషేకం చేసి రైతుల పక్షణ ప్రజా ప్రభుత్వాన్నికి కృతజ్ఞతలు తెలియజేశారు.. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆకలి తీర్చే అన్నదాతలకు.. ఆర్థిక ధైర్యం ఇచ్చే ప్రజాపాలన... దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే 9,000 కోట్లు రైతు భరోసా డబ్బులు రైతులకు అందజేసిన ఏకైక ప్రభుత్వం మన రేవంతన్న ప్రభుత్వం గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాబినెట్ మంత్రులతో కలిసి రైతాంగానికి భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, పాతపాలెం ఆనంద్ గౌడ్, కౌసర్ బేగ్, పటేల్ శ్రీనివాసులు, కరాటే సత్యం, కుమ్మరి నారాయణ, ఆంజనేయులు, కృష్ణయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రంగస్వామి, మోహిన్ ,అయ్యప్ప, మద్దిలేట్టి, ఆంజనేయులు, భాస్కర్, లక్ష్మణ తదితరులు ఉ న్నారు

# విజయవంతమైన ఇథనాలు వ్యతిరేక ఉద్యమ నడిగడ్డ పోరాట పాట ఆవిష్కరణ సభ



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** నడిగడ్డ ప్రజల జీవితాలను విధ్వంసం చేసే విషతుల్య రసాయనాలు వెదజల్లే ఇథనాలు ఫాక్టరీ రద్దుకోసం పెద్ద ధన్వాడా పరిసర పన్నెండు గ్రామాల ప్రజలు రాజకీయాలకతీతంగా సమైక్యమై నిర్మించుకున్న పోరాటం పై రాజ్యం ప్రైవేట్ కంపెనీల ప్రయోజనాలు కాపాడడమే తన పవిత్ర కర్తవ్యంగా పోరాడే ప్రజలపై నిర్బంధ కేసులు మోపి జైళ్లకు పంపడం ద్వారా తన ప్రజా వ్యతిరేక స్వభావాన్ని బయట పెట్టుకున్నదనీ, భయబ్బా రాంతులకు గురించేస్తే ఉద్యమం పెల్లుబు కుతుందనే సందేశం తో ఇక్బాల్ రాసిన పాట మంచి స్వరంతో రికార్డుగా రూపొందిన ప్రయత్నం అభినందనీ యమనీ ముఖ్య వక్తలుగా పాల్గొని ప్రసంగించిన ప్రముఖులందరూ అభిప్రాయపడి ప్రశంసించారు. ఇథనాల్ వ్యతిరేక ఉద్యమ పోరుపాట పోస్టర్ ను నడిగడ్డ కళాకారుడు, అఖిలపక్ష కమిటీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ఆవిష్కరించి, పాట వీడియో ను ప్రదర్శించారు. సమావేశంలో నడిగడ్డ ఇథనాల్ వ్యతిరేక పోరాటానికి వెన్నుదన్నుగా ప్రజా సంఘలూ, ప్రజా రాజకీయ పార్టీలూ నాయకత్వం వహించి పోరాడే ప్రజల వెంట నిలబడాలని కామ్రేడ్ ఆంజనేయులు గారు కోరారు. కవి, రచయిత జయన్న గారు భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో పాటలు సృష్టించాన్నారు. ప్రభుత్వ రంగంలో యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు సామాజిక కార్యక్రమ్మాల్లో కూడా చురుకుగా ఉండే అతీఖుర్ రెహమాన్ గారు మహత్తర మైన ప్రజా పోరాటాల్లో సంపూర్ణ సహకారం ఉంటుందని పాటకు సంఘీభావం ప్రకటించారు. గద్వాల జేఏసీ నాయకులు మధుసూదన్ బాబు గారు స్పందిస్తూ ప్రజా పోరాటానికి సాహితీ రూపం ఇస్తూ ఉద్యమ పాట ను తీసుకు రావడం ఈ పోరాట నేలకే గర్వకారణం అన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు ఉప్పేరు నర్సింహా, బీ ఆర్ ఎస్వి నాయకులు పల్లయ్య, దళిత ఐక్య వేదిక నాయకులు ఆర్. మోహన్, టీ. పీ. ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, కృష్ణయ్య, సీనియర్ జర్నలిస్ట్ ఇస్మాయిల్, దౌలత్, అడ్వకేట్స్ వెంకటేశ్వర్లు, దామోదర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు రహేమతుల్లా ఆహ్వానంతో ప్రారంభమైన ఇథనాల్ వ్యతిరేక పోరు పాట ఆవిష్కరణ సమావేశనికి పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కో కన్వీనర్ డీ. హనుమంతు అధ్యక్షత వహించిన సభ ఉత్సాహభరితంగా సాయంకాలం ఏడున్నర దాకా జరిగింది.

## సెయింట్ అన్స్ స్కూల్ వద్ద ఎమ్మెల్యే ధర్నా

**సెయింట్ ఆన్స్ స్కూల్ ను సీజ్ చేసిన ఎంఇఓ బాపిరెడ్డి**



**నేటిసాక్షి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జూన్ 24 :** అనుమతులు లేకుండా స్కూల్ నడుపుతున్న సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధర్నా నిర్వహించారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న స్కూల్ నీ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎట్టకేలకు సెయింట్ ఆన్స్ స్కూల్ ను మంగళవారం కాప్రా ఎంఈఓ బాపిరెడ్డి సీజ్ చేసారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తో పాటు కార్పొరేటర్లు స్కూలు ఎదుట సుమారు రెండు గంటల ధర్నా చేశారు. పోలీసుల జోక్యంతో స్కూల్ లో ఇరువర్గాల మధ్య జరిగిన చర్చలతో తోపాటు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారితో ఫోన్ లో మాట్లాడి స్కూలు సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఆందోళన విరమించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి , ప్రభుదాస్ ,సాయి జెన్ శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వాములవ్వాలి




**నేటి సాక్షి, బెజ్జంకి:** డ్రగ్స్ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, యువతను మత్తుపదార్థాల దుష్పరిణామాల నుంచి దూరంగా ఉంచేందుకు, డ్రగ్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా సోమవారం బెజ్జంకి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి. తిరుపతిరెడ్డి గారు, తన పోలీస్ సిబ్బందితో కలిసి బెజ్జంకి మండల హెడ్ క్వార్టర్స్‌లోని జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్,మరియు బాయ్స్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో 200 మందికి పైగా విద్యార్థులతో కలిసి ప్లకార్డులు, బ్యానర్లతో డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం గా ఏర్పడి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మత్తుపదార్థాలు వ్యక్తి మెదడు, నాడి వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపి సమాజంలో జీవించే హక్కును కోల్పోయేలా చేస్తాయి. విద్యార్థులు డ్రగ్స్‌కు బానిస కాకుండా, సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని,డ్రగ్స్ రహిత మండలంగా బెజ్జంకిని తీర్చిదిద్దేందుకు ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

## ఘనంగా రైతు భరోసా సంబరాలు



**నేటి సాక్షి .భూమయ్య మెదక్ జిల్లా. కొల్చారం :** కుల్చారం మండల కేంద్రంలో రైతు వేదికలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను వేడుకలను ఘనంగా నిర్వహించి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలపడం జరిగింది.తొమ్మిది రోజులలో 9000 కోట్లు తెలంగాణ యావత్ రైతాంగానికి రైతు భరోసా నిధులు విడివేసిన సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి గారికి ముఖ్యమంత్రి సహచర మంత్రివర్గ సభ్యులకు నరసాపురం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జికి రాజిరెడ్డి గారికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము

## కేఎల్ఆర్ కృషితో భరోసా నిధులు జమ

**సీఎం రేవంత్‌కు రైతుల ధన్యవాదాలు:ఇమ్మడి ప్రవీణ్ పటేల్**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కృషితో మహేశ్వరం మండల రైతులకు రైతు భరోసా నిధులు జమ కావడం పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మహేశ్వరం మండల రైతుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇమ్మడి ప్రవీణ్ పటేల్ మండల అధ్యక్షుడు,కిసాన్ కాంగ్రెస్ మహేశ్వరం మండలం.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,000 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలో రాష్ట్ర రైతుల ఖాతాల్లో జమచేసిన ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర రైతాంగం తరఫున అభినందనలు తెలియజేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
25 జూన్ 2025


# సిపిఐ నగర కార్యదర్శిగా కనకరాజ్ ఏకగ్రీవం



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రామగుండం నగర కార్యదర్శిగా కామ్రేడ్ కే కనకరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం స్థానిక భాస్కరరావు భవన్లో ఏర్పాటుచేసిన నగర కౌన్సిల్ సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాంద్ర సదానందం కామ్రేడ్ కె కనకరాజ్ నగర కార్యదర్శి గా ఎన్నికైనట్లు ప్రకటించారు. కామ్రేడ్ కనకరాజ్ సిపిఐ లో మొదటి నుండి కూడా సిపిఐ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. 1982లో బాల సంఘంలో చేరారు. అనంతరం 1985నుండి ప్రజా నాట్యమండలి కళాకారునిగా గుర్తింపు పొందారు ఆ తర్వాత 1986 నుండి 89 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏఐఎస్ఎఫ్ కౌన్సిల్ సభ్యునిగా, గోదావరిఖని పట్టణ అధ్యక్షునిగా పనిచేస్తూ పారిశ్రామిక ప్రాంతంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. గోదావరిఖని డిగ్రీ కళాశాలలో బీఎస్సీ సైన్స్ గ్రూపును ప్రవేశపెట్టాలని అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా కళాశాలలో సైన్స్ గ్రూపును ప్రవేశపెట్టారు. అదేవిధంగా అశోక్ నగర్ లోని గర్ల్స్ హై స్కూల్లో అదనపు తరగతి గదులు నిర్మించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు చేయగా ప్రభుత్వం దిగివచ్చి 9 గదుల నిర్మాణం చేపట్టింది.ఇది ఏఐఎస్ఎఫ్ సాధించిన ఫలితం. అలాగే 1992లో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శిగా ఎన్నికై 2001 వరకు కొనసాగారు.ఆ సమయంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు చేపట్టి పలుమార్లు అరెస్టు కూడా కావడం జరిగింది. ఆ తర్వాత 2001 నుండి 2004 వరకు సిపిఐ జవహర్ నగర్ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత 2004లో సిపిఐ రామగుండం మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు.అలాగే 2011 నుండి 2015 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపిఐ కౌన్సిల్ సభ్యునిగా కొనసాగారు ఆ తర్వాత 2015 లో 2021లో మరియు 2022లో నగర కార్యదర్శిగా ఎన్నికై ఇప్పటివరకు కొనసాగారు. ప్రస్తుతం నగర కార్యదర్శిగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి

- **కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయకుంటె డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తాం.**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హెచ్చరిక.**



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** మావోయిస్టుల తో సంభందాలు ఉన్నాయని ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్టలో ఉన్న ఆదివాసి ప్రజలను కేంద్ర ప్రభుత్వం మారణహోమం సృష్టించి వేలాది మంది ఆదివాసీ గిరిజన ప్రజలను చంపుతుందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హెచ్చరించారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, నగర కార్యదర్శి కనకరాజు లతో కలిసి మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం మార్చి 2026 లోపు దేశంలో మావోయిస్టులను లేకుండా మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ను, ఆదివాసీ గిరిజన ప్రజలను మారణహోమం సృష్టించి చంపుతుందని విమర్శించారు. ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్ట లో ఉన్న మావోయిస్టుల తో పాటు ఆదివాసి ప్రజలను అకారణంగా కేంద్ర బలగాలను రంగంలోకి దింపి చంపుతున్నారని, ఎంతో మంది అమాయక ప్రజలు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. మావోయిస్టులు ఈ దేశ ప్రజలని, వారు ఎక్కడ నుండో రాలేదని, ఎక్కడైతే అణిచివేత ఉంటుందో అక్కడి ప్రజల రక్షణ కోసం, వారి హక్కుల సాధన కోసం మావోయిస్టులు ఉంటూ ప్రజల అణిచివేత కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని అన్నారు.ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, ఆరు నెలల పాటు కాల్పులు విరమణ చేశామని మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాశారని, అదేవిధంగా సిపిఐ పార్టీ కూడా కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాయడం జరిగిందని పేర్కొన్నారు. ఐనా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేసేది లేదని 2026 మార్చి లోపు మావోయిస్టుల ను అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని ప్రకటించడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. కార్పోరేట్ కంపెనీల కు ఖనిజ సంపదను దోచి పెట్టడానికే ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజన ప్రజలను, మావోయిస్టుల ను బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తూ మారణహోమం సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరి విడనాడి ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి సిపిఐ పార్టీ లీడు తీసుకొని డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని హెచ్చరించారు. అదే విధంగా దేశం లో సిపిఐ పార్టీ ఆవిర్భావం జరిగి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2025 డిసెంబర్ 26 లోపు సిపిఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ మహాసభలను జరుపుకోవాలని, నూతన నాయకత్వం తో దేశ వ్యాప్తంగా ప్రజల సమస్యల్ని పరిష్కరించడం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించిందని అందులో భాగంగా ఈ నెల 28 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా నాలుగవ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి మహాసభ లను ప్రజలు కార్మికులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ మాట్లాడుతూ... సిపిఐ, ఏఐటియుసి ఉద్యమాల తో గోదావరిఖని పట్టణం అభివృద్ధి చెందిందని, జనగామ గ్రామ పంచాయతీ గా ఉన్నప్పుడు అన్ని వార్డుల్లో సిపిఐ గెలిచిందని అన్నారు, నాటి నుండి నేటి వరకు ఎన్నో మార్పులు జరిగినా ప్రజల సమస్యల పై సిపిఐ పార్టీ తన పోరు సాగిస్తుందని అన్నారు, త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో సిపిఐ పోటీ చేస్తుందని అన్నారు. అదేవిధంగా సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు మాట్లాడుతూ... ఈ నెల 22 న జరిగిన సిపిఐ నగర మహాసభ లో నన్ను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పార్టీ, యూనియన్ నాయకులకు, కార్యకర్తలకు దన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అదేవిధంగా రామగుండం నగరంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదేమ్మ, మార్కపూరి సూర్య, తొడుపునూరి రమేశ్ కుమార్,సిరిసిల్ల మల్లేష్ పడాల కనకరాజు, ఎం ఏ గౌస్,గంగారపు చంద్రయ్య, ఉప్పులేటి తిరుపతి, అబ్దుల్ కరీం, జైపాల్ రెడ్డి, కల్వల జగన్,చిలుముల రాజయ్య, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత వరంగల్ కమిషనరేటే మనందరి లక్ష్యం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** డ్రగ్స్ రహిత వరంగల్ పోలీస్ కమిషనరేట్‌గా గుర్తింపు సాధించడమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను ఈ సమాజం నుండి తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్క పౌరుడు భాగస్వాములు కావడంతో పాటు పోలీసులుకు పూర్తి సహకారం అందించాలని ఈ వారోత్సవారలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి వినియోగం ద్వారా నష్టాలపై ప్రజలకు పోలీసుల వివరించడం జరుగుతోందని ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ప్రవైయిట్ పాఠశాల్లో ఈ డ్రగ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు, ర్యాలీలు, డ్రాయింగ్, వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతొందని ఎవరైన మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన తక్షణమే 8712584473 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచ బడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఎసిపి డేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గోన్నారు.

# ఓఆర్ఆర్ రైతులకు భరోసా నిధులు

**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి, మహేశ్వరం, జూన్ 24: (చిక్కిరి శ్రీకాంత్)** : ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేయడం హర్షణీయమైన విషయం.రంగారెడ్డి జిల్లాలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 9 మండలాల రైతులకు రైతు భరోసా నిధులు ఇవ్వాలన్న డిమాండ్‌కు తగిన న్యాయం లభించింది. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నేతృత్వంలో రైతులతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు. రైతుల ఆందోళనల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. దీని ఫలితంగా ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకు కూడా రైతు భరోసా నిధులు మంజూరు చేస్తామని అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు కావడం రైతుల పోరాటానికి న్యాయం జరిగిన సంకేతం .ఇది ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న శ్రద్ధకు నిదర్శనం అని తెలిపారు.

# సి.ఎస్.పి ఎస్ ఇ కి వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి నాయకులు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :**సింగరేణి ఆర్జీ వన్ సీఎస్పీ 1 లో నెలకొన్న పలు సమస్యల పై గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎస్.ఇ కి వినతి పత్రం సమర్పించడం జరిగిందని ఆర్జీ వన్ ఏఐటియుసి డిపార్ట్మెంట్ ల ఇంచార్జీ సయ్యద్ సోహేల్ పేర్కొన్నారు.సీఎస్పీ 1 లో నెలకొని ఉన్నటువంటి పలు సమస్యల పై మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... పలు విభాగాల ఖాళీలను వెంటనే భర్తీ చెయ్యాలని ముఖ్యంగా కన్వేయర్ ఆపరేటర్, షంటింగ్ మజ్దూర్, టెండాల్ ప్రమోషన్లు ఇవ్వాలని, చాలా మంది కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా యాక్టింగ్ చేస్తున్నారని, అర్హులైన వారికి ప్రమోషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న టెక్నీషియన్ మరియు టెక్నికల్ సూపర్వైజర్ పోస్టుల ను భర్తీ చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇంకా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ పైడిశ్వర్ కు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి నాయకులు వెంకటరెడ్డి, పిట్ కార్యదర్శి బండి మల్లేష్, సహాయ కార్యదర్శి బుడిమె సమ్మయ్య తో పాటు ఏఐటియుసి కార్యకర్తలు , కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**నేటి సాక్షి గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్:** గన్నేరువరం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా తెలంగాణ రైతంగం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జువ్వాడి మన్మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, దుడ్డు మల్లేశం, దేశరాజ్ అనిల్, నక్క దామోదర్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, బద్దం సంపత్ రెడ్డి, న్యాత జీవన్, రాపోలు నవీన్, దేశరాజు నవీన్, తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా విజయోత్సవ సభ



**నేటి సాక్షి. కోడిమ్యాల 24/జూన్ :** రైతు నేస్తం. ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి. రైతు భరోసా విజయోత్సవ సభ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం మంగళవారం రైతులతో పూడూరు, తిర్మలాపూర్,కోడిమ్యాల రైతు వేదిక లలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి పి.సునీత ,మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, పూడూరు నోడల్ అధికారి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, పాక్స్ చైర్మన్ లు బండ రవీందర్ రెడ్డి, పోలు రాజేందర్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ AE శ్రీనాథ్,ఏఈఓ లు రాజేష్, గ్రీష్మ, సృజన, ఇంచార్జ్ ఏపీఎం. పద్మ, ikp cc లు , వీర కుమార్. మంగ, స్వరూప,మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు,మహిళ రైతులు పాల్గొన్నారు.

# పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ను కలిసిన తుడా చైర్మన్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)** : తుడాభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేసి సహకరించాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ను తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కోరారు. విజయవాడలో మంత్రి పొంగూరు నారాయణ ను కలిసిన తుడా చైర్మన్ ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రులతో భేటీ అయ్యారు. తుడా భివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా తుడాను గాడిలో పెట్టడానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడిన గత చైర్మన్ లకు చట్టపరంగా శిక్ష తప్పదని హెచ్చరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**నేటి సాక్షి, వెల్గటూర్ :** ఈ రోజు వెల్గటూర్ మండల కేంద్రంలో తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి సంక్షేమ శాఖ మైనారిటీ దివ్యాంగుల శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి చిత్రపటాలకి పాలాభిషేకం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు మురళి గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ జిల్లాయూత్ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రావు మండల యూత్ అధ్యక్షులు రమేష్ డైరెక్టర్ లింగయ్య, శ్రీనివాసు, హరీష్ ప్రవీణ్, చంద్రమౌళి, శ్రీనివాస్ నాయకులు సత్యం, తిరుపతి, భూమయ్య, శ్రీధర్, లక్ష్మణ్, శశి, భూమయ్య, రవి,యాదగిరి, వెంకట స్వామి, ప్రసాద్, సురేష్, తిరుపతి రెడ్డి, రాకేష్, రాజు, నరేష్ తది తరులు పాల్గొన్నారు

## ఉన్నతి లబ్ధిదారులకు టైలరింగ్ శిక్షణ

**డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా**




**నేటి సాక్షి, బెజ్జంకి:** గ్రామీణ అభివృద్ధి శాఖ మరియు యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సిద్ధిపేట వారి ఆధ్వర్యంలో బెజ్జంకి మండలానికి చెందిన ఉన్నతి లబ్ధిదారులకు టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ కేంద్రాన్ని డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన జయదేవ్ ఆర్య, వారికి అందుతున్న సౌకర్యాలు, అవసరాల గురించి ఆరా తీశారు. అలాగే శిక్షణ అనంతర అవకాశాలు, స్వయం ఉపాధి కోసం అనుసరించ వలసిన మార్గాలపై ప్రోత్సాహం కలిగించారు. ఈ శిక్షణ ద్వారా లబ్ధిదారులు తమ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. ఒకటి రెండు సంవత్సరాల్లో ఆదాయాన్ని రెట్టింపు చేసుకునేలా ప్రణాళికలు రచించాలని శిక్షణ పూర్తిచేసిన వారికి ధ్రువపత్రాలు ఇవ్వడం ద్వారా వారు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయగలుగుతారని తెలిపారు. అలాగే, జిల్లాలో ఉన్న యువత ఈ ఉచిత నైపుణ్య శిక్షణ అవకాశాలను వినియోగించుకోవాలని, శిక్షణ అనంతరం బ్యాంకు రుణాలకు ప్రభుత్వం సహకరిస్తుందని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ అసిస్టెంట్ సతీష్, ఎంపీడీఓ ప్రవీణ్, ఏపిఎం నర్సయ్య, ఏపీవో రాజబాబు, ఈజీఎంఎం ట్రైనర్ రేణుక పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను పరామర్శించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ స్వగ్రామం కందుకూరు లోని ఆయన నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.గత కొద్ది రోజులకు మునుపు కంచర్ల శ్రీకాంత్ తండ్రి సీనియర్ పాత్రికేయులు, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకుడు కంచర్ల రామయ్య గత కొద్ది రోజులకు మునుపు మృతి చెందారు. కొన్ని అనివార్య కారణాలవల్ల అంత్యక్రియలకు హాజరు కాలేకపోయానని తెలుపుతూ...వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు వ్యవసాయ భరోసా కింద రైతులకు జమ చేసినందుకు కృతజ్ఞతలు గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు కి స్థానిక ఎమ్మెల్యే నాగరాజు ఫోటోలకు 66 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్ఐసి వెంకన్న జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి మాజీ చైర్మన్ లు జన్ను రవీందర్ ఆరెల్లి వెంకటస్వామి బస్కురి శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు వీర సుధాకర్ డివిజన్ యూత్ అధ్యక్షులు తాళ్ల మధు ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్ కాంగ్రెస్ నాయకులు పెద్దమ్మ నరసింహ రాములు జన్ను రమేష్ జున్ను బంతి వల్లల గంగాధర్ ఎన్ టి ఆర్ మొగిలి మేకల రవీందర్ పెద్దమ్మ సురేష్ పల్లపు అనూష కిరణ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి ద్వారా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు**



**నేటి సాక్షి ..(భూమయ్య) మెదక్ జిల్లా. కొల్చారం :** అంతేకాకుండా రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి ద్వారా ముఖ్యమంత్రి గారిని ప్రసంగాన్ని ప్రత్యక్షంగా విక్కించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొని ఈ సందర్భంగా కలెక్టర్ గారు రైతులనుదేశించి ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ A 0 శ్వేతా కుమారి సీనియర్ కాంగ్రెస్ నాయకులు వజ్రాల చంద్రశేఖర్ రెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ బండి మల్లేశం తుక్కాపూర్ తాజా మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొందా కృష్ణ. సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి. వసురంతాండ గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ నాయక్ గుట్ట శీను రైతులు గావకానికి వచ్చాయ అశోక్ వడ్ల చంద్రం ఏనగండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ పెద్దఎట్టిన రైతులు తదితరులు పాల్గొన్నారు

# మైసమ్మ గుట్ట నుండి బ్రిడ్జి నిర్మించాలి

**బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్**

**చొక్కారావు పల్లి ఎలగందుల్ కాజీపూర్ నుండి బ్రిడ్జి నిర్మిస్తే అడ్డుకుంటాం**



**నేటిసాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :**గన్నేరువరం మండలంలోని బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను ఆహ్వానించి పార్టీలకు అతీతంగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ మాట్లాడుతూ చొక్కారావుపల్లి నుండి కాజీపూర్ బ్రిడ్జ్ నిర్మాణం చేస్తే గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలోని గ్రామాల ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడదని అలా నిర్మించే బ్రిడ్జి వద్దని ఖండించారు. మైసమ్మ గుట్ట నుండి బ్రిడ్జి వేస్తే గన్నేరువరం గ్రామాల ప్రజలకు ప్రయాణం సులభం అవుతుందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం అనేది ఎవరి సొంత ప్రయోజనాలకో, స్వార్థానికో నిర్మించకూడదని అన్ని గ్రామాలకు ఉపయోగపడే విధంగా నిర్మించాలని తెలిపారు. అనంతరం గన్నేరువరం గ్రామ మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మణ్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం అంశంలో ఎవరికి ఇష్టానుసారంగా వారు నిర్ణయాలు తీసుకుంటున్నారని. అన్ని గ్రామాల ప్రజలకు ప్రయాణం సులభం అయ్యేవిధంగా మండల ప్రజలంతా నిర్ణయం తీసుకొని ఏక నిర్ణయానికి రావాలని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ దృశ్య మైసమ్మ గుట్ట నుంచి ఎక్కువ నిధులు అవసరమవుతాయి కాబట్టి ఆ విషయాన్ని మండల ప్రజలు దృష్టిలో పెట్టుకొని చొక్కారావు పల్లి నుండి కాకుండా ఇటు మైసమ్మ గుట్ట నుండి కాకుండా యాస్వాడ నుంచి అయితే అన్ని గ్రామాల ప్రజలకు ప్రయాణం సులభంగానే ఉంటుందని అన్ని గ్రామాల ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మడుగుల రవీందర్ రెడ్డి, బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంప వెంకన్న నాయకులు పుల్లల లక్ష్మణ్ బామండ్ల రవీందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, విలాసాగరం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

- **ప్రాధాన్యత రంగాలల్లో రుణాల పంపిణీ మరింత పెంచాలి**
- **బ్యాంకర్లతో డీసీసీ డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ మంగళవారం బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ స్వయం ఉపాధి పథకాల అమలు, రుణాల మంజూరు, గత త్రైమాసికంలో (మార్చి 2015 చివరి వరకు) సాధించిన ప్రగతిపై బ్యాంకులు, ప్రభుత్వ శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ ద్వారా 2025-26 సం. నికి సంబంధించి వరంగల్ జిల్లా అన్నువల్ క్రెడిట్ ప్లాన్ కింద రూ.9274.25 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వం యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంపొందించేందుకు కృషి చేస్తున్నదని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల ఏర్పాటు లో సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు తగ్గకుండా చూడాలని, జిల్లా లోని అన్ని గ్రామాల్లో ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో జిల్లా యంత్రాంగం ద్వారా స్ఫూర్తి కార్యక్రమం 5వ తరగతి నుండి డిగ్రీ చదివే విద్యార్థులకు ప్రతి వారం నిర్వహిస్తున్నామని, అందులో బ్యాంకర్లు భాగస్వాములై విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలన్నారు. పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ క్రింద ఎస్టీ ప్రాంతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు అవగాహన, నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరారు. అనంతరం కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో పంట రుణాలకు గాను రూ. 1802.08 కోట్ల రూపాయలు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు రూ.1702 కోట్ల రూపాయలు అందించినట్లు వివరించారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3785.18 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా రూ.3653 కోట్లు అందించినట్టు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 997.63 కోట్ల రూపాయలకు గాను రూ. 1486 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 4891.15 కోట్లకు గాను రూ. 5347 కోట్లు అందించినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు గాను రూ. 868 కోట్లు ఇచ్చినట్టు పేర్కొన్నారు. 28354 పరిశ్రమ యూనిట్లకు 288 కోట్లు ముద్ర రుణాలు అందించినట్లు తెలిపారు. 532 విద్యార్థులకు రూ.47 కోట్ల విద్యా రుణాలు అందించినట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాల పథకం (ఏఐ ఎఫ్) క్రింద 90 యూనిట్లకు గాను రూ. 126 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ ఎం ఈ, స్టాండ్ అప్ ఇండియా, నిర్దేశిత లక్ష్యాలను సాధించినట్లు కలెక్టర్ అన్నారు. సామాజిక భద్రత పథకంలో భాగంగా పి ఎం జీవన్ జ్యోతి పథకంలో నామినికి రూ 2 లక్షల యూబీ ఐ వరంగల్ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు ఆర్ హెచ్ కమలాకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, నాబార్డ్ ఏజీఎం చైతన్య రవి, బ్యాంకర్ రవి , వ్యవసాయ అధికారి అనురాధ పశుసంవర్ధక శాఖ బాలకృష్ణ జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బెజ్జంకిలో రైతు భరోసా సంబరాలు


**ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం**



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సోమవారం రైతు భరోసా కార్యక్రమాన్ని పురస్కరించుకొని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పదివేల రూపాయలు ఉన్న రైతు భరోసాను 12 వేలకు పెంచి ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా అందించామని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ఈ చర్యతో మరోసారి రుజువైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పులి సంతోష్, బండిపెల్లి రాజు, టెంపుల్ చైర్మన్ జెల్లా ప్రభాకర్, కర్రావుల సందీప్, శానకొండ శరత్, పర్ష సంతోష్, బోనాల మల్లేశం, మచ్చ రాజేశం, రోడ్డ మల్లేశం, ఎండి సాదిక్, జల్లా ఐలయ్య, బోనగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
25 జూన్ 2025


# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్





## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన సీఎస్

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా గ్రామీణ అభివృద్ధి, కుడా, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇతర శాఖల సమన్వయంతో జిల్లాలో 31 లక్షల ప్లాంటేషన్ లక్ష్యంగా నిర్దేశించి, దాని కనుగుణంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 57850 దరఖాస్తులను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించామని, 25166 దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు, 1074 దరఖాస్తులకు నోటీసులు జారీ చేశామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అందుకు చుట్టు పక్కల జిల్లాల నుంచి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి కి డెంగ్యూ మలేరియా పేషెంట్స్ ఎక్కువగా వస్తుంటారని అట్టి పేషంట్ లోకేషన్ మ్యాపింగ్ చేయడం వలన ఆయా జిల్లా కలెక్టర్లకు సమాచారం ఇస్తూ సీజనల్ వ్యాధులను అరికట్టడం జరుగుతుందని, గతంలో ఈ విధంగా చేయడం వలన చాలా వరకు డెంగ్యూ మలేరియా వ్యాధులను అరికట్ట గలిగామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. టిబి ముక్తి భారత్ ద్వారా టిబి, హెచ్ఐవి, ఆల్కహాల్ స్మోకింగ్ తదితర వ్యాధి గ్రస్తుల సంఖ్య 1.56 లక్షలు కాగా, ఈ అంశం పై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్మూలించుటకు కృషి చేస్తామన్నారు. మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ లో కేఎంసీ, రీజనల్ ఐ హాస్పిటల్, నర్సంపేట ఎంజీఎం ఆసుపత్రులు ఉన్నాయని, ఎక్కువ ఎంజీఎం మీద దృష్టి సారించి వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను నిర్మూలించుటకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధి దారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. హైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, హోప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పని సరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. హోరివెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. హోజిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డి ఆర్ వో విజయ లక్ష్మి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి హౌసింగ్ పీడీ గణపతి, డి ఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి, జెడి అగ్రికల్చర్ అనురాధ, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు, సత్యపాల్ రెడ్డి ఉమారాణి, జిల్లా వైద్యాధికారి సాంబ శివరావు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ వ్యసనం

- మాదక ద్రవ్యాల రవాణా అడ్డుకట్టుకు సమిష్టి కృషి అవసరం
- జిల్లా రెవిన్యూ అధికారి వై వి గణేష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మాదక ద్రవ్యాల దుర్వినియోగం తో యువత భవిత నిర్వీర్యం అవుతందని జిల్లా రెవిన్యూ అధికారి వైవి గణేష్ అన్నారు. మిషన్ పరివర్తన నషా ముక్త్ భారత్ అభియాన్ వారాంతపు కార్యక్రమాల్లో (20-26 జూన్) భాగంగా మంగళవారం రోజున మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై మహిళలు పిల్లలు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో గణేష్ మాట్లాడుతూ నేడు మాదక ద్రవ్యాలు చాక్లెట్ బిస్కట్ రూపంలో పాఠశాల కళాశాల సమీపంలోని షాపుల్లో అమ్ము తున్నట్లు అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని, వీటిపట్ల తల్లి తండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల ను అప్రమత్తం చేయాలని అన్నారు. దేశ సంపదగా భావించే యువత పార్టీల పేరుతో సరదాగా మత్తు పదార్థాలను సేవించి వాటికి బానిసలై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, యువశక్తి ముందు ఏది సాటిరాదని యువత తలచుకుంటే ఉన్నత స్థానాల్లో ఉంటారని, కన్న తల్లి తండ్రుల కలలను సాకారం చేయాలంటే ఉన్నత విద్యతో పాటు ఉన్నత ఆశయాలతో బ్రతకాలని అన్నారు. అశాశ్విత ఆనందాలకు అలవాటు కన్నతల్లి తండ్రులకు శోకం మిగిల్చవద్దని సూచించారు హనుమకొండ ఎసిపి నరసింహారావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణాపై పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉన్నదని, మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీస్ శాఖకు తెలియ చేయాలని టాస్క్ ఫోర్స్, నార్కోటిక్ విభాగం చర్యలు తీసుకుంటారని అన్నారు. టీజీనాబ్ ఎసిపి సైదులు మాట్లాడుతూ విలువైన జీవితాన్ని మాదక ద్రవ్యాల దుర్వినియోగం నాశనం చేసుకోవద్దని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియచేసారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ కె ప్రహసిత్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లా యాక్షన్ ప్లాన్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సుల నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులను ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖాధ్వర్యంలో నిర్వహించి ప్రతి కార్యక్రమంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కేర్ అండ్ క్యూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య రవి కుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు దుర్వినియోగం, అక్రమ రవాణాపై నిరంతరం అవగాహన కల్పించాలని సమస్య ఉత్పన్నం కాకుండా ఎప్పటి కప్పుడు జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ లక్ష్య సాధన దిశగా విద్యార్థులు కృషి చేసి కన్నవారి కలలను నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ అరుణ కుమారి, ఇన్చార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవి కృష్ణ, సఖి అడ్మిన్ పీ హైమావతి, జిల్లా మహిళా శక్తి కో ఆర్డినేటర్ డి కళ్యాణి, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది స్వర్ణ , రజిత, తేజశ్విని, మానస, తదితరులు పాల్గొన్నారు, కాగా కార్యక్రమం అనంతరం మాదక ద్రవ్యాలు దుర్వినియోగంపై నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

# ఓఆర్ఆర్ పరిధిలో రైతులకు భరోసా నిధుల మంజూరు

## రైతుల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు:సిహెచ్. యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం,జూన్ 24: (చిక్కిరి శ్రీకాంత్)** : ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 9 మండలాల రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేయడం హర్షణీయమైన విషయం. దీనివల్ల రాబోయే ఖరీఫ్ సీజన్‌కు ముందు రైతులకు ఆర్థికంగా ఉపశమనం లభిస్తుంది సిహెచ్. యాదయ్య. మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే కె.ఎల్.ఆర్ కృషి ఫలితంగా మహేశ్వరం మండల రైతులకు రైతు భరోసా నిధులు జమ కావడం గొప్ప విషయమని భావిస్తున్నాను. ఈ సందర్భంగా రైతుల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సిహెచ్. యాదయ్య వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ, మహేశ్వరం.

## ఇందిరమ్మ పాయిలెట్ గ్రామాన్ని సందర్శించిన గోడిశాల రవీందర్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పాయిలెట్ గ్రామం పెంబర్తి గ్రామాన్ని సందర్శించిన గోడిశాల రవీందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు (ఆర్ఐలు) మరియు వార్డు అధికారులు సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు, బెస్మిట్ లెవల్, రూఫ్ లెవల్, స్లాబ్ లెవల్ నిర్మాణంలు చూసి లబ్ది దారులతో మాట్లాడి నిర్మాణం, బిల్లుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనతరం ఇటీవలే నూతనంగా హనుమకొండ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా (హౌజింగ్) పదవీ బాధ్యతలు స్వీకరించిన సిద్దార్థ నాయక్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు, ఇందిరమ్మ కమిటి సభ్యులు జోరుక పూల, తాళ్లపెళ్ళి రమా-రమేష్, గోపాల్, కొయ్యడ సునీల్, సౌరం సుధాకర్, పరకాల హేమలత (పంచాయతీ కార్యదర్శి), చాతల్ల సదానందం, హౌజింగ్ ఏఈ లు నరేందర్ రాజ్, సరిత, ఇందిరమ్మ లబ్దిదారులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ జీడిపల్లి దత్తు రెడ్డి మృతి పట్ల వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య సంతాపం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** సీనియర్ జర్నలిస్ట్, వరంగల్ జిల్లా ఈనాడు స్టాఫ్ రిపోర్టర్ దత్తు రెడ్డి హఠాన్మరణం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దత్తు రెడ్డి హఠాన్మరణం అత్యంత బాధాకరమని అన్నారు. హైదరాబాద్, నల్గొండ, వరంగల్ స్టాఫ్ రిపోర్టర్ గా అనేక కథనాలు రాసి, మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న దత్తు రెడ్డి మరణం చాలా బాధకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం పట్ల ఎంపీ డా. కడియం కావ్య తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## ప్రాణ యోగ ఆశ్రమంను సందర్శించిన కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామీజీ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని యాగప్ప రెడ్డి కండ్రిగ సమీపంలో ఉన్న ప్రాణ యోగ ఆశ్రమాన్ని కంచి కామ కోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి మంగళవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు కైలాస గురూజీ శిష్య బృందం మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామీజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు కైలాస గురూజీ మాట్లాడుతూశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి ఆశ్రమంలో నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉంటారని పరిసర ప్రాంతాలలోని భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందవచ్చునని తెలిపారు

## మాజీ సర్పంచ్ ఆత్మహత్య



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన తాజా మాజీ సర్పంచ్ లు సర్పంచ్ కాంట్రాక్టు పెండింగ్ బిల్లులు రాక అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న బీబీరాజ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య కు నివాళులు అర్పించిన గొల్లపల్లి మండల తాజా మాజీ సర్పంచ్ లు జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నెరేళ్ళ గంగరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాత బిల్లులు చెల్లించకుండా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతతుందన్నారు. గ్రామంలో అభివృద్ధి పనుల కోసం అప్పు చేసి, అప్పు ఇచ్చిన వారి ఒత్తిడి తట్టుకోలేక సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వెంటనే స్పందించి పెండింగులో ఉన్న బిల్లులు క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పాత బకాయిలు చెల్లించుకుండా స్థానిక ఎన్నికలకు వెళ్తే ఆత్మహత్య చేసుకోవడానికైనా సిద్ధామని హెచ్చరించిన తాజా మాజీ సర్పంచులు. గ్రామ స్థాయిలో సర్పంచులు లేకపోవడంతో రాష్ట్రానికి రావాల్సిన 1500 కోట్ల రూపాయల 15 ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాని పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకున్న దాసరి శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
15
బుధవారం
25 జూన్ 2025

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- పేదల సంక్షేమం కోసం పాటుపడతా..
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతాం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం కి పూల మాల వేసిన అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సంధర్బంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని తొలి జాబితాలో పేరు లేకున్నా అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే వారందరికీ ఇండ్ల మంజూరు చేసే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు. అదే విధంగా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు మంజూరు చేసి తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని మరోసారి నిరూపించుకున్నామని అదే విధంగా గత పదేళ్ళలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ మా ప్రజా ప్రభుత్వం లో కొత్త రేషన్ కార్డులను ఇవ్వడమే కాకుండా రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వం అని అన్నారు. గత పదేళ్ళలో పేదవారికి సంబంధించి కొత్త రేషన్ కార్డులు కానీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు కానీ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని కానీ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగాలు ఇచ్చామని సంక్షేమ పథకాల విషయంలో అర్హులు ఎవరు అధైర్య పడవద్దని సంక్షేమ విషయంలో ప్రతి పేదవారికి న్యాయం చేసే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఇందిరమ్మ. కమిటీల ద్వారా అర్హులైన వారిని గుర్తించి వారికి ఇండ్ల మంజూరు చేశామని లబ్ధిదారులు వీలైనంత త్వరగా పనులు మొదలు పెట్టాలని ప్రతి సోమవారం ఇంటి పనిని బట్టి డబ్బులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, డి ఆర్ డి ఓ రఘువరణ్, ఆర్ డి ఓ మధుసూధన్, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, వైస్ చైర్మన్ సత్తి రెడ్డి, నాయకులు తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, ఒరుగలి శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, అమీరిషెట్టి మల్లా రెడ్డి, పూసల తిరుపతి, పురుషోత్తమ అనిల్ గౌడ్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎల్, ఏఎల్ఓ లకు జూలై 9 సమ్మె నోటీసులు

## సిఐటియు బిల్డింగ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డీసీఎల్, ఏఎల్ఓ లకు జూలై 9 సమ్మె నోటీసులు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జూలై 9వ తేదీన జరిగే అఖిల భారత కార్మిక సమ్మె నోటీసులను లేబర్ అధికారులకు డీసీఎల్ వినీతకు, ఏ ఎల్ ఓ లు కాజీపేట చాణిక్యకు, హనుమకొండ రజితకు, వరంగల్ వన్ రాజకుమారి లకు మంగళవారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు అనుబంధ, యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కరోనా కాలంలో 2019, 2020, సంవత్సరాలలో 1979 వలస కార్మిక చట్టాన్ని, 1996 భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని, ఈ రెండు చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లలో, సామాజిక భద్రత కోడులో ఈ రెండు చట్టాలను మెర్జ్ చేసి, భవన నిర్మాణ కార్మికులకు కొంత మేరకైనా ప్రయోజనకరంగా ఉన్న హక్కులను, అవకాశాలను లేకుండా చేయడం జరుగుతుందని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేస్తున్న న్యాచురల్ డెత్, యాక్సిడెంట్ డెత్ కు సంబంధించి న పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి కార్పోరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచు కోవడాని కి అవకాశం కల్పిస్తుందని, టి ఉప్పలయ్య తీవ్రంగా విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును రక్షించాలని, సంక్షేమ పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. జూలై 9న జరగబోయే సమ్మెలో, ఈ కార్మిక వ్యతిరేక అంశాన్ని భవన నిర్మాణ కార్మికులందరికీ తెలియజేసి చైతన్యవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల అశోక్, ఆలకుంట యాకయ్య జిల్లా సహాయ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు వల్లపు రాజు, సిఐటియు ఆటో యూనియన్ నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం -ఎమ్మెల్యే బిఎల్ఆర్

- రూ.2లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- పల్లె పల్లెన రైతు సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రజా ప్రభుత్వం ఏర్పాటు ఐన అతితక్కువ సమయంలోనే దేశంలోనే మొట్ట మొదటి సారిగా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేసి, రైతు ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించిందని ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు మేరకు రైతు ప్రభుత్వంలో గతమేన్నడు లేని విధంగా మొట్ట మొదటిసారి రైతు భరోసా పథకం కింద 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించి, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని మ-రోసారి నిరూపించినదని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. "పల్లె పల్లెన రైతు సంబురాలు" కార్యక్రమంలో భాగంగా మంగళవారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో రైతు వేదికలో రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని విన్నారు. అనంతరం రైతులతో కలిసి టపాసులు కాల్చి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయం అంటే దండుగ కాదని, పండుగ అని నిరూపించేందుకు తెలంగాణలో రైతును రాజు చేసే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి సాయంగా రూ. 9 వేల కోట్లు అందించి, మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని మరోసారి నిరూపించింది అని అన్నార. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ రైతులందరి పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, రామలింగయ్య యాదవ్, మాజీ ఎంపిపి ధీరావత్ నందిని రవితేజ, మాజీ సర్పంచ్ రాంబాబు, పరంగి సురేష్, నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదిక వద్ద సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం మంగళవారం రోజున గొల్లపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం ద్వారా ఈ వర్షాకాలం పంట కోసం రైతుల ఖాతాలలో రైతు భరోసాను అందిస్తున్నందుకు గాను ఈరోజు గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ల శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇటి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కునిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పొరపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచులు పురంశెట్టి వెంకటేశం చిర్ర గంగాధర్ మాజీ ఎంపిటిసి సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కుండా వెంకటేష్ గౌడ్ అవునూరి శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి గంగన్న కాసారపు ప్రవీణ్ గౌడ్ కొండ్ర గంగారెడ్డి ఆకుల సుమన్ గౌడ్ రంగు శీను చెవులమద్ది గంగాధర్ మార్కెట్ డైరెక్టర్ జలంధర్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ నల్ల విక్రం రెడ్డి తాండ రాజయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్తయ్య జేరిపోతుల కొమురయ్య ఏఈఓ ఎంపీడీవో మహిళా రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి వార్డుకు డ్రైనేజీ సిసి రోడ్లు మంజూరు



**నేటి సాక్షి,నారాయణపేట జూన్ 24 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ ప్రియతమ నేత మంత్రివర్యులు డాక్టర్ వాకీటి శ్రీహరి ఆదేశానుసారంగా ఆత్మకూరు మున్సిపాలిటీ లో 10 వార్డ్ లకు గాను. ఒక్కొక్క వార్డ్ కు 1 కోటి రూపాయల చొప్పున డ్రైనేజ్ సిసి రోడ్లు లకు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా వార్డ్ లో పర్యటించారు ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఆర్ పరమేష్ టౌన్ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు మాజీ మండల అధ్యక్షుడు ఎండి రహిమతుల్లా గారు తులసి రాజు గారు బండారి దామోదర్ ఎండి అజ్మతుల్లా గడ్డమీది అశోక్ కే మహేష్ కుమార్ వెంకట నరసింహ బి యాదగిరి శెట్టి బాలగౌడ్ చిన్న నరసింహ ఆర్మీ శివ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసీపీ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు చిన్ని యాదవ్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లిగూడెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తిరుపతి జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు చిన్ని యాదవ్ కలిసి పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలవతో ఘనంగా సత్కరించి పోగా శాలువాను జగన్ మోహన్ రెడ్డి చిన్ని యాదవ్ నుంచి తీసుకుని ఆయనకే కప్పి శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లాతో పాటు చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని మండలాల్లోని వైఎస్సార్ సిపి బిసి నాయకులను కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించేందుకు కృషి చేయాలన్నారు మీకు ఏ కష్టమొచ్చినా మీకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

# వెదురు కుప్పం వైసిపి మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ గా నెల్లేపల్లి ప్రకాష్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అడ్వైజర్ కమిటీ సభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి, జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ కృపాలక్ష్మి సూచనల మేరకు వెదరుకుప్పం మండలం నల్లవెంగనపల్లి కె వి కె యం అగ్రహారం గ్రామానికి చెందిన నెల్లేపల్లి ప్రకాష్ వెదురు కుప్పం మండలం ఎస్సీ సెల్ సెక్రెటరీ గా ఎంపికైన్నారు. ఈ సందర్భంగా నెల్లేపల్లి ప్రకాష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల స్థాయి లో పదవి ఇచ్చినందుకు పార్టీ పెద్దలకు, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు కు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్యకర్తలు సిద్ధం కావాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



**నేటిసాక్షి, మిర్యాలగూడ రూరల్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నుండి ఏ క్షణమైయినా నోటిఫికేషన్ వొచ్చే అవకాశం ఉందని, ఈ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సూచించారు. మండల పరిధిలోని యాదగిరి పల్లి గ్రామంలోని ఎస్ ఎన్ డి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సిపిఎం నియోజవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ముగిశాయి. మంగళవారం పార్టీ నిర్మాణం పై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తో కలిసి ఆయన బోధించారు. మధ్యాహ్నం జాతీయ మహాసభల ముసాయిదా తీర్మానంపై రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సమస్యలు ఎన్నికలు నిర్వహించడంలో విఫలమైందని చెప్పారు. ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు సూచించిన కాలయాపన చేస్తుందని ఆరోపించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, ఎర్రజెండా కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో సంస్థగతంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానికంగా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు. సమస్యలతో పాటు వర్గ పోరాటాలు చేయాలని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు వ్యవహరించగా, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవినాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, సీతారాములు వరలక్ష్మి, పరుశురాములు, రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

బుధవారం
25 జూన్ 2025




# కేంద్రంలో పదకొండేళ్ల మోదీ పాలన స్వర్ణయుగం



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ )** : గొల్లపల్లి: పదకొండేళ్ల బిజెపి పాలనలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్నాయని నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉన్నారని అందుకే నరేంద్రమోదీ పదకొండేళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని బిజెపి మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ పేర్కొన్నారు గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రజలతో మాట్లాడుతూ 2047కల్లా వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే పదకొండేళ్లలో తెలంగాణాకు కేంద్రం నుండి పదకొండు లక్షల కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు అమృత్ పథకం కింద 3,856 కోట్లు ఎన్టీపీసీకి 10,997 కోట్లు విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్దతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 80 వేల కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా పదకొండు లక్షల కోట్ల నిధులు తెలంగాణాకు మంజూరు చేస్తే కేంద్రం నుండి నిధులేమి రావడం లేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పదే పదే వెళ్తున్నారని బిఆరెస్ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఇది ఫెడరల్ ప్రభుత్వం అని కేంద్రంతో సఖ్యతగా ఉండడం వల్లే గడిచిన ఏడాదిన్నర కాలంలో లక్ష యాభై వేల కోట్లు నిధులు తెలంగాణా అభివృద్ధికి తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న నిధులు గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తెలంగాణా బడ్జెట్ లో డెబ్బై శాతానికి పైగా నిధులు ఒక్క హైదరాబాద్ మహానగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడ్డ ఆదిలాబాద్,ఆసిఫాబాద్ జిల్లాలకు నిధుల కేటాయింపు చేయకూడదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని కెసిఆర్ చేసిన అప్పులను దాచిపెట్టిందని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఒక భాద్యతయుతమైన ఎంపీగా పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదనడం సిగ్గుచేటన్నారు.అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 74 విమానాశ్రయాలు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు 152, కాంగ్రెస్ హయాంలో 7 ఎయిమ్స్ ఉంటే బిజెపి పదకొండేళ్లలో వాటిని 22 కు పెంచిందని కాంగ్రెస్ హయాంలో జాతీయ రహదారులు 91,287 ఉంటే వాటిని 1,78,603 కు పెంచిందని రైల్వే మార్గం 22,048 ఉంటే 55,198 కిలోమీటర్ల మేర నిర్మించిందని, విద్యుత్ సౌకర్యం దేశవ్యాప్తంగా 40% ఉంటే ఇప్పుడు 95%కి పెరిగిందని పదకొండవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానంలోకి వచ్చిందని దానిని 3వ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కట్ట మహేష్ సింహాచలం సత్యం ముసలి కొమురయ్య మండల ఉపాధ్యక్షులు. కట్ట క్రాంతి మండల ప్రధాన కార్యదర్శులు. లక్కాకుల వెంకటేష్ దూస ప్రశాంత్ ముత్యాల స్వామి మండల కార్యదర్శిలు. సిద్దుల రాజేష్ మండల కోశాధికారి. భీమ జలపతి పట్టణ అధ్యక్షులు. సంగం కళ్యాణ్ దళిత మోర్చా అధ్యక్షులు. గుంటుకుల జగదీష్ యువ మోర్చా అధ్యక్షులు మారం గణేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వనపర్తి రాజేందర్ మండల ఐటీసీలు కన్వీనర్ ఎదలాపురం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రజలందరు పోరాడాలి

## సిఐ రాం నర్సింహా రెడ్డి ధర్మపురి



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ )** : ప్రజలు, విద్యార్థులు పోలీసులతో భాగస్వాములై మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు ఆరేపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులతో కలసి ఆరెపల్లి గ్రామంలో చెట్లను నాటిన ధర్మపురి సీఐ రాం నర్సింహ రెడ్డి విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ మరియు విద్యార్థులు కలసి పని చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రా%శీ%నర్సింహ రెడ్డి పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్స వాలలో భాగంగా జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆరేపల్లిలో విద్యార్థులతో కలసి గ్రామంలో చెట్లను నాటటం జరిగింది. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున ఉదయం ఆరేపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత సమాజం మాదకద్రవ్యాల బారినపడి ముఖ్యంగా యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మాదక ద్రవ్యాల వల్ల కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వివరించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న విద్యార్థులు డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులు మరియు గ్రామ-స్థులతో కలిసి గ్రామంలో చెట్లను నాటటం జరిగింది. విద్యార్థులందరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఫోటో పాయింట్ వద్ద ఫోటోలు దిగి క్యూఆర్ కోడ్ తో యాంటీ డ్రగ్ సోల్జర్ సర్టిఫికెట్ను పొంది దానికి అనుగుణంగా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్ ఐ ఉదయ్ కుమార్,మండల వెటర్నరీ డాక్టర్ వేణు గోపాల్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూజె ఐజేయు మూడవ మహాసభ సన్నాహక సమావేశం



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య )** : జగిత్యాలజిల్లా కేంద్రంలో టి యు డబ్ల్యూజె, ఐజెయూ జగిత్యాల జిల్లా శాఖకు సంబంధించిన మహాసభ సమావేశం మంగళవారం ప్రెస్ క్లబ్ సొంత భవనంలో జరిగింది.ఈ సమావేశంలో మొదటగా ఇటీవల వరంగల్ ఈనాడు జిల్లా ప్రతినిధి దత్తురెడ్డి, ఆకస్మికంగా మృతి చెందడంతో..ఆయన మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం టియూడబ్ల్యూజే మూడవ మహాసభ సన్నాహక సమావేశం జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికల నిర్వహణ అంశంపై రాష్ట్ర జిల్లా నాయకులు సీనియర్ పాత్రికేయుల సూచనల మేరకు జులై 9న జరగబోయే మహాసభ నిర్వహణ ఏర్పాట్ల కొరకై పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి, రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు ముజాహిద్ ఆదిల్, జిల్లా కార్యదర్శి ఎ.ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, ల తోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి-టౌన్ సీఐ కరుణాకర్



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ )** : మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని జగిత్యాల టౌన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ అన్నారు ఈనెల 20బి6 2025 నుండి 26 6బి 2025 వరకు జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి సిగరెట్లు ఆల్కహాల్ పదార్థాలకు ఎంతమంది ప్రోత్సహించిన అలవాటు కాకూడదని వారన్నారు గంజాయి నిలువలను గుర్తించినచో 112 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి అని అన్నారు మత్తు పదార్థాలకు తల్లిదండ్రులు అలవాటు పడితే వారిని విద్యార్థులు మాన్పించాలని వారన్నారు మత్తు పదార్థాల ద్వారా ముందు మెదడు నరాల వ్యవస్థ దెబ్బతింటుందని దానిద్వారా మన ఆరోగ్యం పాడవుతుందని వారన్నారు విద్యార్థులు పాఠశాలలో జరిగే ప్రతి సందర్భాన్ని తల్లిదండ్రులతో పంచుకోవాలని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య మరియు మాలిక సదు-పాయాలు ఉన్నాయని వారన్నారు ఈ సందర్భంగా వారు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు శ్రీనివాస్ సురేందర్ సంజీవయ్య మల్లికార్జున్ విద్యా దేవి అరుణ రజిని సావిత్రి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# నీతులు..'పబ్లిక్'కీ చెప్పడానికే నా.?



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్)** : ఉల్లిగడ్డ ఊరోళ్లను వాడొద్దన్నానే గానీ..మనింట్లో వాడొద్దనలేదమ్మా..'ని ఆ మధ్య ఎవరో ఓ పెద్దాయన అన్నట్టు.. ఇక్కడ కనిపిస్తున్న 'ఈ-రక్షకభటుడు'గారు 'సంథింగ్ డిఫరెంట్' లాగున్నాడు.! 'పబ్లిక్'కి నిరంతరం తన 'డ్యూటీ'లో భాగంగా వారి వ్యక్తిగత భద్రత గురించి.. పరితపిస్తూ ఉంటారు.'హెల్మెట్' లేదని..బైకుకి 'నెంబర్ ప్లేట్' లేదని..'లైసెన్స్' లేదని..'ఇన్సూరెన్స్' లేదని..ఇలా 'ప్రభుత్వ నిబంధన'లన్నీ వరుసబెట్టి 'ప్రశ్నిస్తుంటారు' రెగ్యులర్ గా..ఊరవతల 'వెహికిల్ తనిఖీల్లో'.! వారు అడిగిన వాటిల్లో ఏవి లేకున్నా..అందులో ఒకటి లేకున్నా.. వారు అడిగినంత 'జరిమానా' రూపంలో 'పెద్ద సార్'వారికి 'కట్నం' చదివించుకోవాల్సిందే.! అదే..మరి..'తమరు' హెల్మెట్ లేకుండా. బండికి 'నెంబర్ ప్లేట్' లేకుండా రోడ్డెక్కవచ్చా.? మీకేం కాదా.? మీకు 'యాక్సిడెంట్లు' కావా.? ఓ.. మిమ్మల్ని ఎవరూ పట్టుకోరు కదా.! జరిమానాలు కూడా ఎవరూ విధించరు కదా.? అదీ..మీ ధీమా.! ఓకే ఓకే.. పర్లేదు యూ ఆర్ క్యారీయాన్.!థాంక్యూ సర్.!!

# మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మకు ఘన సన్మానం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)** : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా తిరుపతి జిల్లా నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ,పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ నీ మాజీ సర్పంచ్ ప్రభావతమ్మ నివాసంలో మంగళవారం శాలువాలతో పేల్లకూరు మండల టిడిపి నేతలు ఘన సన్మానం చేపట్టారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత మాజీ టిడిపి సీనియర్ నాయకులు గూడూరు రఘునాథరెడ్డి, మల్లెమాల రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు పేల్లకూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉండడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ యొక్క కూటమి నేతల ఏకమై మళ్లీ తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పెల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి ఆయకట్ట చైర్మన్ ప్రసాద నాయుడు, పునబాక పోలయ్య, వెంకటేశ్వర్లు, నెలవల ప్రసాద్, సిద్ధల నాయుడు, రాము, పరశురాం, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29.న 'ఛలో ఇందూరు

## బిజెపి నేత సురభి నవీన్ పిలుపు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య )** : ఈనెల 29న జరిగే 'ఛలో ఇందూరు' కార్యక్రమానికి రైతులు భారీగా తరలిరావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.. కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి సురభి నవీన్ పిలుపునిచ్చారు.ఇందూరు జిల్లాకి పసుపు బోర్డుకు సంబంధించిన 'కేంద్రీయ కార్యాలయాన్ని' ప్రారంభించడానికి ఈనెల 29 న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్నారని నవీన్ తెలిపారు. ఈ కార్యాలయం ప్రారంభం అనంతరం 'రైతు సమ్మేళనం' బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. నియోజకవర్గ రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు. 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన ప్రధాని నరేంద్ర మోడీకి..కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కి పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి కి..జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డికి..కోరుట్ల నియోజకవర్గం రైతుల పక్షాన,ప్రజల పక్షాన, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తోటి కార్మికుని కుటుంబానికి అండగా...



**నేటి సాక్షి - మెట్ పల్లి** : మెట్ పల్లి పట్టణం లోని 9వ వార్డుకు చెందిన మహమ్మద్ సమీ అను పెయింటర్ ఇటీవల ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ లో చనిపోగా మెట్ పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుని కుటుంబానికి సహాయంగా సంఘ అధ్యక్షుడు ఏశమేని గణేష్ ఆధ్వర్యంలో సంఘసభ్యులతో కలిసి చనిపోయిన కార్మికుడు సమీ భార్యకు పదివేల రూపాయలను నగదు రూపంలో సహాయం అందించారు. ఈ సందర్భంగా సమీ కొడుకు షాకిర్ మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా నిలబడి సహాయం చేసినందుకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏశమేని గణేష్, క్యాషియర్ మాతంగి శ్రవణ్, చిట్యాల శ్యామ్,కనుక లక్ష్మణ్, రేవాళ్ళ రాజన్న మద్దూరి శ్యామ్ సంఘసభ్యులు పాల్గొన్నారు